VELTHURU TELUGU DAILAY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్
ఆదివారం 24.05.2026

సంపుటి: 07 సంచిక: 349
పేజీలు: 12 వెల: రూ. 5/

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH

Velthuru Newspaper






# ఫ్యూచర్ సిటీ రద్దు వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

**(మొదటి పేజీ తరువాయి)**

నమ్మకం తగ్గుతుందని, దాని ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పడుతుందని మంత్రి హెచ్చరించారు. ఒక రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే స్థిరమైన విధానాలు, స్పష్టమైన అభివృద్ధి దిశ అవసరమని ఆయన పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు ఇటువంటి కీలక ప్రాజెక్టులపై వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తూ అనిశ్చితి సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఫ్యూచర్ సిటీని కాలుష్యరహిత పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే పరిశ్రమలు అక్కడ ఉండవని, ఆధునిక సాంకేతికత ఆధారిత పరిశ్రమలకు మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అలాంటి ప్రాజెక్టును పూర్తిగా రద్దు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కీలక అభివృద్ధి కార్యక్రమాన్ని రాజకీయ కోణంలో అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. అభివృద్ధి పట్ల నిర్మాణాత్మక సూచనలు ఇవ్వకుండా విమర్శలకే పరిమితం కావడం సరైంది కాదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలను ప్రధాన అజెండాగా మార్చుకున్నారని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. ప్రజల అవసరాలు, రాష్ట్ర భవిష్యత్‌పై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షం రాజకీయంగా మాత్రమే వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా వ్యాఖ్యలు చేయడం వల్ల రాష్ట్రం నష్టపోతుందని ఆయన హెచ్చరించారు. జంట నగరాల్లో మెట్రో విస్తరణకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తే, వాటిని కూడా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి ఆరోపించారు. ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తున్నా, ప్రతిపక్షం రాజకీయంగా అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన అన్నారు. ఇది ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకమని ఆయన వ్యాఖ్యానించారు.

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త

అమరావతి వెలుతురు మే 23:

చంద్రబాబు నాయుడు వైసీపీపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం.. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అంటూ వ్యాఖ్యానించారు. చిత్తూరు జిల్లా యాదమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో మాట్లాడిన సీఎం.. రాష్ట్ర రాజకీయాల్లో హింస, విద్వేషాలకు చోటు ఉండకూడదన్నారు. ప్రజాస్వామ్యంలో అలాంటి రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ప్రజాహితం కోసం తాను ఎలాంటి నిర్ణయాలైనా తీసుకుంటానని స్పష్టం చేసిన చంద్రబాబు.. "సీబీఎన్ దగ్గర తోక జాడిస్తే.. ప్రజల కోసం ఆ తోక కట్ చేస్తా" అంటూ హెచ్చరికలు జారీ చేశారు. కొందరు రాజకీయ నాయకులు, కార్యకర్తలు అతిగా ప్రవర్తిస్తూ భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.కొంతమంది జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అలాంటి సంస్కృతి సమాజానికి ప్రమాదకరమని అన్నారు. రాజకీయాలు సేవ కోసం ఉండాలే తప్ప భయపెట్టడం, విద్వేషాలను రెచ్చగొట్టడం కోసం కాదన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ గతంలో రాష్ట్రంలో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు జరిగాయని ఆరోపించారు. ప్రతి రోజూ కొత్త నాటకాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేశారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అసత్య ప్రచారాలు చేశారని ఆరోపించిన సీఎం.. కోడి కత్తి ఘటన, గులకరాయి ఘటనలను గుర్తు చేశారు. ప్రజల సానుభూతి కోసం నాటకీయ రాజకీయాలు చేశారని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అబద్ధాలు ఎప్పటికీ నిలవవని వ్యాఖ్యానించారు. దళిత యువకుడు సుబ్రమణ్యం హత్య కేసును ప్రస్తావిస్తూ కూడా చంద్రబాబు తీవ్రస్థాయిలో స్పందించారు. హత్యకు గురైన యువకుడికి న్యాయం చేయాల్సింది పోయి.. బాధ్యులుగా ఆరోపణలు ఎదుర్కొన్న వారిని సన్మానించడం దారుణమన్నారు. దళితుల పేరుతో రాజకీయాలు చేస్తూ.. వాస్తవ సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కుటుంబ విలువల అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. "కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు వేశారు. తల్లి, చెల్లికి ఆస్తులు ఇవ్వకుండా వేధించారు. తమ కుటుంబ సభ్యులకే న్యాయం చేయలేని వారు ప్రజలకు ఏమి చేస్తారు" అంటూ జగన్ కుటుంబాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# సర్ పేరుతో ఓట్లను తొలగిస్తే ఊరుకోం



హైదరాబాద్ వెలుతురు మే 23:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో అక్రమంగా ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగితే కఠినంగా అడ్డుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీసే ఎలాంటి చర్యలకైనా కాంగ్రెస్ పార్టీ అంగీకరించదని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఓటర్ల జాబితా మార్పులను ఉదాహరణగా చూపిస్తూ, అక్కడ 31 లక్షల ఓట్లు చేర్చగా 93 లక్షల ఓట్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఈ మార్పుల ప్రభావంతోనే టీఎంసీ సుమారు 30 లక్షల ఓట్ల తేడాతో ఓటమి పాలైందని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ పరిస్థితులపై మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో ధాన్యం దిగుబడి పెరగడం వల్ల కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరిగినట్టు తెలిపారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తన పనితీరుపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, తన పనితీరును ఏఐసీసీ లేదా ముఖ్యమంత్రి అంచనా వేస్తారని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. పార్టీ అంతర్గత మార్పులు, నాయకత్వ మార్పుల విషయంలో తుది నిర్ణయం తీసుకునే అధికారం ఏఐసీసీదేనని ఆయన స్పష్టం చేశారు. ఏఐసీసీ దృష్టిలో తెలంగాణ పీసీసీ దేశంలోనే ఉత్తమ పీసీసీగా గుర్తింపు పొందిందని ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ పేర్కొన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పార్టీ బలోపేతానికి తెలంగాణ యూనిట్ కృషి కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

# హీట్ వేవ్‌పై రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తత

హైదరాబాద్ వెలుతురు మే 23:

ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అధికారులను ఆదేశించారు. వచ్చే మూడు రోజుల్లో వడగాల్పుల ప్రభావం మరింత పెరగనుందని ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాల్పుల పరిస్థితుల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు శనివారం సచివాలయంలో ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్ పరిస్థితులపై జిల్లాల వారీగా నివేదికలను పరిశీలించి, ప్రజల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యంతో పనిచేయాలని అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో జిల్లాల కలెక్టర్ల నివేదిక ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు, వరంగల్ అర్బన్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ముగ్గురు చొప్పున జోగులాంబ గద్వాల్, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కరు చొప్పున ఏడు జిల్లాల్లో 16 మంది వడదెబ్బతో మృతి చెందారని అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి గారు స్పందిస్తూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు వడదెబ్బ మృతు కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయిల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని ఇందుకు సంబంధించిన ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

ఎండల తీవ్రత అసాధారణ స్థాయికి చేరుకుంటోంది. తీవ్రస్థాయి ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వడగాల్పుల తీవ్రత మరింత పెరిగింది. ఇలాంటి సమయంలో ప్రభుత్వ యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజల ప్రాణాల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావుండకూడదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న మండలాలు, గ్రామాలను ప్రత్యేకంగా గుర్తించి అక్కడి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలని మీడియా, సోషల్ మీడియా, గ్రామస్థాయి ప్రకటనల ద్వారా ఎండలపై అప్రమత్తత కల్పించాలని ప్రజలకు అవసరమైన సమాచారం ప్రతి గంటకు చేరేలా చర్యలు తీసుకోవాలని అని అధికారులను ఆదేశించారు. బస్ స్టాండ్లు, మార్కెట్లు, ప్రధాన రహదారులు, కార్మికులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే చోట్ల చల్లని తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. ఒక్క ప్రాణం కూడా ఎండల కారణంగా ప్రమాదంలో పడకూడదని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీలు, నిర్మాణ కార్మికులు, రోడ్లపై పనిచేసే కార్మికులకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# సర్కారు బడుల్లో బ్రేక్ ఫాస్ట్

హైదరాబాద్ వెలుతురు మే 23:

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పుష్కరాల నిర్వహణ, అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.1,000 కోట్ల నిధుల కేటాయింపునకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు వెంటనే విడుదల చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా జరిగిన కేబినెట్ భేటీలో ఈ మేరకు పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. పుష్కరాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల మెరుగుదల, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లు వంటి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా పుష్కర ఘాట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు సమాచారం. విద్యారంగానికి సంబంధించి కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడానికి ఆమోదం తెలిపింది. ఇప్పటికే పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత విస్తరించి జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడా అందించాలని నిర్ణయించారు. అదనంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, పాలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. విద్యార్థుల పోషకాహార స్థాయిని మెరుగుపరచడమే ఈ నిర్ణయాల ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం తెలిపింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత అమలుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. జూన్ 1 నుంచి ఈ విడత పంపిణీ ప్రారంభం కానుంది. ప్రతి నియోజకవర్గానికి సుమారు 2 వేల ఇళ్లను కేటాయించనున్నారు. భూమి ఉన్న లబ్ధిదారులకు ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 14,800 పూరి గుడిసెల నివాసితులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియా (క్యూర్) పరిధిలో సుమారు 7 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు వెల్లడించారు.

# 10 ఏళ్ల బాలిక దారుణ హత్య .. స్పందించిన సీఎం విజయ్

కోయంబత్తూర్ వెలుతురు మే 23:

తమిళనాడులోని కోయంబత్తూర్‌లో 10 ఏళ్ల బాలిక దారుణ హత్యకు గురైన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. దుకాణానికి వెళ్లి అదృశ్యమైన చిన్నారి, అనంతరం ఓ చెరువులో మృతదేహంగా లభించడం ఆవేదనకు దారి తీసింది. ఈ ఘటనపై పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. అదే సమయంలో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కోయంబత్తూర్ జిల్లా కణ్ణపాళైయం ప్రాంతానికి చెందిన 10 ఏళ్ల బాలిక గురువారం సాయంత్రం సమీప దుకాణానికి వెళ్లిన అనంతరం అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు వెంటనే ఆందోళనకు గురై పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గాలింపు చర్యలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం ఓ చెరువులో బాలిక మృతదేహం లభ్యమవడంతో ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి, ఫోరెన్సిక్ బృందాలతో ఆధారాలు సేకరించారు. ప్రారంభ దర్యాప్తులో బాలికను ఓ వ్యక్తి బైక్‌పై తీసుకెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గుర్తించినట్లు సమాచారం. ఈ ఆధారాల ఆధారంగా ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. నిందితులుగా కార్తీక్, మోహన్‌రాజ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వీరి పాత్రపై లోతైన విచారణ కొనసాగుతోంది. కేసును వేగంగా ముగించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. ఇలాంటి అమానవీయ ఘటనలను సమాజం ఎప్పటికీ అంగీకరించదని ఆయన వ్యాఖ్యానించారు.

# మారనున్న యుద్ధ ముఖచిత్రం

ఢిల్లీ వెలుతురు మే 23:

భవిష్యత్‌లో రాబోయే యుద్ధాలు సంప్రదాయ పద్ధతులకు పూర్తిగా భిన్నంగా, సరికొత్త వ్యూహాలతో సాగుతాయని భారత సాయుధ దళాల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఇకపై యుద్ధాలు కేవలం భూమి, ఆకాశం, సముద్రాలకే పరిమితం కాబోవని.. 'మల్టీడొమైన్' (బహుళ రంగాలు) విధానంలో సాగుతాయని ఆయన విశ్లేషించారు. మహారాష్ట్రలోని అహిల్యానగర్ జిల్లా షిర్డీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన 'నిబే డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్' (రక్షణ తయారీ యూనిట్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ రక్షణ రంగంలో వస్తున్న పెను మార్పులు, ఆధునిక సాంకేతికత ప్రాధాన్యతను వివరిస్తూ ఆయన కీలక ప్రసంగం చేశారు. గతంలో యుద్ధాలు అంటే కేవలం సైనిక బలం, సంప్రదాయ ఆయుధాలు లేదా ప్లాట్‌ఫామ్ ఆధారిత ఆపరేషన్లపైనే ఆధారపడి సాగేవని, కానీ భవిష్యత్ యుద్ధాల్లో ఈ సమీకరణాలు పూర్తిగా మారిపోతాయని జనరల్ అనిల్ చౌహాన్ వివరించారు. శత్రువును ఎదుర్కోవడానికి కేవలం బలగాల సంఖ్యను నమ్ముకుంటే సరిపోదని, వ్యూహాత్మక ఆధిక్యం సాధించడమే అత్యంత కీలకమని చెప్పారు. ఆధునిక యుగంలో కేవలం ఆయుధాల సంఖ్య కంటే, వాటిని ఎంత సమర్థవంతంగా, ఎంత వేగంగా అనుసంధానించామనేదే విజయాలను నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. భౌగోళిక సరిహద్దులు దాటి యుద్ధాలు సరికొత్త డొమైన్లలోకి విస్తరిస్తున్నాయని సీడీఎస్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మన కంటికి కనిపించే భూమి, సముద్రం, గగన తలాలతో పాటు సైబర్ స్పేస్, కాగ్నిటివ్ వార్‌ఫేర్ (మానసిక విశ్లేషణ, ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసే యుద్ధం) వంటి సరికొత్త రంగాలు యుద్ధ గమనాన్ని శాసిస్తాయని పేర్కొన్నారు. సమాచార నెట్‌వర్క్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్‌లు, దేశ సైబర్ మౌలిక వసతులే రానున్న రోజుల్లో ప్రధాన యుద్ధ రంగాలుగా రూపాంతరం చెందుతాయని ఆయన హెచ్చరించారు. కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ), అత్యాధునిక డ్రోన్లు, రోబోటిక్స్, అటానమస్ (స్వయం ప్రతిపత్తి) ప్లాట్‌ఫామ్స్, అంతరిక్ష సాంకేతికతలు భవిష్యత్ యుద్ధాలకు సరికొత్త రూపాన్నిస్తాయని జనరల్ చౌహాన్ తెలిపారు. సైనిక కార్యకలాపాల్లో వేగం, వినూత్న ఆవిష్కరణలే విజయకేతనాన్ని నిర్ణయిస్తాయని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ దేశం వేగంగా అందిపుచ్చుకుంటుందో, త్వరితగతిన రక్షణ ఉత్పత్తులను పెంచుకుంటూ తమ త్రివిధ దళాలను కొత్త రక్షణ సవాళ్లకు అనుగుణంగా మలుచుకుంటుందో.. ఆ దేశానికే అంతర్జాతీయంగా వ్యూహాత్మక ఆధిక్యత లభిస్తుందని విశ్లేషించారు. ఇంతకాలం దేశంలో అపార విశ్వాసానికి కేంద్రంగా వెలుగొందిన షిర్డీ ప్రాంతం, ఇకపై జాతీయ భద్రతకు, రక్షణ రంగ తయారీకి, సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు పట్టుకొమ్మగా మారనుందని జనరల్ అనిల్ చౌహాన్ సంతోషం వ్యక్తం చేశారు. రక్షణ రంగంలో భారతదేశం సాధించాలనుకుంటున్న 'స్వావలంబన' (సెల్ఫ్‌రిలయన్స్) లక్ష్య సాధన దిశగా ఈ సరికొత్త నిబే షిర్డీ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్ అత్యంత కీలకమైన అడుగు అని కొనియాడారు. దేశాన్ని అగ్రగామిగా నిలిపే 'వికసిత్ భారత్' నిర్మాణంలో దేశీయ యువత, ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థులు, యువ ఆవిష్కర్తలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని సీడీఎస్ పిలుపునిచ్చారు. "మారే కాలానికి అనుగుణంగా సరికొత్త మార్పులను సృష్టించే వారిదే భవిష్యత్తు. దేశ యువతరే భారతదేశ అసలైన శక్తి. మీరే వికసిత్ భారత్ రూపశిల్పులు" అని ఆయన యువతను ఉత్సాహపరిచారు. సరైన మార్గంలో ప్రయాణించేటప్పుడు జీవితంలో తాత్కాలిక ఎదురుదెబ్బలు, ఒడిదుడుకులు రావడం సహజమని, దారిలో వచ్చే మలుపు ఎప్పటికీ ఆ దారికి అంతం కాదని యువతకు దిశా నిర్దేశం చేశారు.

# సీఎస్ఆర్ భాగస్వామ్యంతో తెలంగాణ విద్యా రంగ అభివృద్ధి

**హైదరాబాద్ వెలుతురు మే 23:**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, విద్యా రంగ అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద పలు ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో సచివాలయంలో విద్యాశాఖతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) కుదిరాయి. ఈ ఒప్పందాలపై రహేజా గ్రూప్ చైర్మన్ నీల్ సి. రహేజా, రామ్ కీ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అల్లా దాక్షాయణి, యశోదా గ్రూప్ డైరెక్టర్ గోరుకంటి దేవేందర్ రావు సంతకాలు చేసి, ముఖ్యమంత్రికి ఒప్పంద పత్రాలను అందజేశారు. ఈ సీఎస్ఆర్ భాగస్వామ్యంలో భాగంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, కొత్త ప్రాంగణాల నిర్మాణం చేపట్టనున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్‌లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు కొత్త ప్రాంగణ అభివృద్ధికి మొత్తం వ్యయంలో 40 శాతం (రూ.19.66 కోట్లు) రామ్ కీ సంస్థ భరించనుంది. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ జెడ్పీహెచ్ఎస్ ఉన్నతీకరణకు భాగంగా ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యా వసతుల అభివృద్ధికి 40 శాతం (రూ.10.4 కోట్లు) రామ్ కీ సంస్థ కేటాయించనుంది. అదే విధంగా రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు తరగతుల అభివృద్ధికి అవసరమైన మొత్తం రూ.50.50 కోట్లు రహేజా గ్రూప్ భరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ సుభాష్ నగర్ ఎంపీపీఎస్‌లో ప్రీ ప్రైమరీ, 6వ, 7వ తరగతుల అభివృద్ధికి రూ.12.20 కోట్లు యశోదా హాస్పిటల్స్ అందించనున్నాయి.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ చైర్మన్ సి శేఖర్ రెడ్డి, తెలంగాణ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ గణపతి రెడ్డి పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో వేదపాఠశాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

**(మొదటి పేజీ తరువాయి)**

పెట్టుకుంది. వచ్చే రెండేళ్లలో నిర్మాణ పనులు పూర్తి చేసి తరగతులను ప్రారంభించనున్నట్టు అధికారులు వెల్లడించారు. వేదపాఠశాలలో విద్యార్థులకు వసతి, భోజనం, అధ్యయనానికి అనుకూలమైన వాతావరణం కల్పించనున్నారు. వేదాలు, ఆగమ శాస్త్రాలు, సంస్కృత విద్య అభ్యసించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణలో ఆధ్యాత్మిక విద్యా అభివృద్ధికి ఈ సంస్థ కీలక కేంద్రంగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సందర్భంగా యాదగిరిగుట్ట క్షేత్ర అభివృద్ధికి సంబంధించిన మరికొన్ని కీలక పనులకు కూడా సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.9.88 కోట్ల వ్యయంతో కొండపై నిత్య కల్యాణం, రంగ మండపం నిర్మాణ పనులను ప్రారంభించారు. భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఈ సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. అలాగే కొండపైకి వెళ్లే మెట్ల మార్గంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా పైకప్పు నిర్మాణానికి రూ.1.41 కోట్ల నిధులు కేటాయించారు. వర్షం, ఎండల నుంచి రక్షణ కల్పించేలా ఈ పనులు చేపట్టనున్నారు. భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. మాఢవీధులకు మెట్లు నిర్మించేందుకు రూ.1.44 కోట్లతో పనులు చేపట్టనున్నారు.

# కరీంనగర్ లో కొలిక్కి వచ్చిన కేంద్ర బలగాల గ్రూప్ సెంటర్ ఏర్పాటు

**కరీంనగర్ వెలుతురు మే 23:**

కరీంనగర్ లో కేంద్ర పారా మిలటరీ బలగాలకు సంబంధించి గ్రూప్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేస్తున్న యత్నాలు కొలిక్కి వచ్చాయి. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, సీఆర్పీఎఫ్ బలగాల గ్రూప్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంబంధిత విభాగాల డీజీపీలతో ఇటీవల చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయిస్తే గ్రూప్ సెంటర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించవచ్చని ఆయా డీజీపీలు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకున్న బండి సంజయ్ కుమార్ గత మార్చి 10న కేంద్ర పారా మిలటరీ బలగాల గ్రూప్ సెంటర్ కోసం కరీంనగర్ లో తగిన స్థలం కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. "కరీంనగర్‌లో అస్సాం రైఫిల్స్, BSF, CISF కోసం ఒక "గ్రూప్ సెంటర్" ఏర్పాటు చేయాలనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనికి సంబంధించి అన్ని విభాగాల డైరెక్టర్ జనరల్స్ ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయిస్తే CAPFs (కేంద్ర సాయుధ పోలీసు బలగాలు) మరియు అస్సాం రైఫిల్స్ తదుపరి చర్యలు తీసుకుంటాయి" అని లేఖలో తెలిపారు. కేంద్ర మంత్రి లేఖకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించింది.

# భారత్ లో అమెరికా విదేశాంగ మంత్రి పర్యటన

అమెరికా వెలుతురు మే 23:

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నాలుగు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కీలక భేటీ నిర్వహించారు. ఢిల్లీలోని సేవా తీర్థ్ (పీఎంఓ)లో జరిగిన ఈ సమావేశం సుమారు గంటకు పైగా కొనసాగినట్లు సమాచారం. ఈ భేటీలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడం, భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. భారత్ పర్యటనలో భాగంగా మార్కో రూబియో శనివారం ఉదయం అమెరికా నుంచి నేరుగా కోల్‌కతా చేరుకున్నారు. అక్కడ ఆయన ప్రముఖ మానవతావాది మదర్ థెరీసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీని సందర్శించారు. సతీమణి జీనెట్‌తో కలిసి ఆయన ఈ సంస్థను సందర్శించి, మదర్ థెరీసా సేవా కార్యక్రమాలకు నివాళులర్పించారు. ఆమె మానవతా సేవా తత్వాన్ని ప్రశంసిస్తూ రూబియో 'ఎక్స్' వేదికగా ప్రత్యేక పోస్టు చేశారు. ఢిల్లీ చేరుకున్న అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అత్యంత ప్రాధాన్యం కలిగిన సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా రక్షణ రంగంలో సహకారం, సాంకేతిక పరిజ్ఞానం మార్పిడి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక రంగాలపై చర్చలు జరిగినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్
ఆదివారం 24.05.2026

సంపుటి: 07 సంచిక: 349
పేజీలు: 12 వెల: రూ. 5/

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH

Velthuru Newspaper



## గొడ్డలి పార్టీతో జాగ్రత్త

ఎన్‌వీ సుభాష్ పై కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు
ముఖ్య అధికార ప్రతినిధి వ్యవహార శైలిపై అసంతృప్తి
నియంతృత్వ ధోరణి, నిర్లక్ష్య వైఖరిపై ఆరోపణలు
పార్టీ వాణిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైఫల్యమని విమర్శ
మీడియా ప్యానలిస్టులకు బాధ్యతలు ఇవ్వడంలేదని ఆవేదన
ప్రత్యర్థి పార్టీలపై దూకుడు చూపడంలేదన్న అభ్యంతరం

2




## ఫ్యూచర్ సిటీ రద్దు వ్యాఖ్యలు
# బాధ్యతారాహిత్యం

బీఆర్‌ఎస్‌పై మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర విమర్శలు
రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి చెప్పాలని బీఆర్‌ఎస్ నేతలకు సవాల్
ఇలాంటి వ్యాఖ్యలు పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరిక
ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలకు అనుమతి ఉండదని స్పష్టీకరణ

హైదరాబాద్ వెలుతురు మే 23:

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయాలను కుంటున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు బాధ్య తారాహిత్యంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్ట మైన దృక్పథం లేకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలా? లేక వెనక్కి నెట్టాలా? అన్నది బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టంగా చెప్పాలని ఆయన ప్రశ్నించారు.ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టులపై అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం వల్ల పెట్టుబడిదారుల్లో ..మిగతా 02లో



## యాదగిరిగుట్టలో వేదపాఠశాలకు
# సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

- యాదగిరిగుట్టలో సంప్రదాయ వేదపాఠశాలకు శ్రీకారం
- కంచి పీఠాధిపతి సమక్షంలో శంకుస్థాపన
- రూ.43.79 కోట్లతో 15 ఎకరాల్లో వేదపాఠశాల నిర్మాణం
- రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతుల ప్రారంభం లక్ష్యం
- నిత్య కల్యాణం, రంగ మండపం పనులకు సీఎం శంకుస్థాపన
- మెట్ల మార్గానికి పైకప్పు నిర్మాణానికి ప్రత్యేక నిధులు
- మాఢవీధులకు మెట్లు నిర్మించనున్న దేవాదాయ శాఖ
- దీక్షాపరుల మండపం పనులకు రూ.43.5 కోట్ల కేటాయింపు
- శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధుల పాల్గొన్నారు

యాదగిరిగుట్ట వెలుతురు మే 23:

పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరి గుట్టలోలో పలు అభివృ ద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సంప్రదాయ వేద విద్య పరిరక్షణకు కీలకంగా నిలిచే వేదపాఠశాల భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. క్షేత్రం లోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.43.79 కోట్ల నిధులను కేటా యించింది. సంప్రదాయ వేద విద్యతో పాటు ఆధునిక సదుపాయాలు కలిగిన విద్యాసంస్థగా దీన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా ..మిగతా 2లో




## మారనున్న యుద్ధ ముఖచిత్రం

సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా మల్టీ-డొమైన్ పోరాటాలు
సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు
సైనిక బలమే కాదు.. సాంకేతికతే ప్రాధాన్యం
కొత్త యుద్ధ రంగాలుగా సైబర్, కాగ్నిటివ్ వార్‌ఫేర్
భవిష్యత్ గమనాన్ని మార్చనున్న ఏఐ, రోబోటిక్స్
ఆధ్యాత్మిక కేంద్రం నుండి రక్షణ విప్లవం వైపు షిర్డీ
దేశ నిర్మాణంలో యువత, ఇంజినీరింగ్ విద్యార్థుల పాత్ర
రికార్డు స్థాయికి చేరిన దేశీయ రక్షణ ఉత్పత్తులు

2

## హీట్ వేవ్‌పై రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తత

ప్రజల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యత
వడగాల్పులతో 7జిల్లాల్లో 16 మంది మృత్యువాత
మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున నష్టపరిహారం
రాష్ట్రంలో తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సమీక్ష

2




## భారత్ లో అమెరికా విదేశాంగ మంత్రి పర్యటన

నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలో సేవా తీర్థ్‌లో కీలక భేటీ
సుమారు గంటకు పైగా ఇరు నేతల మధ్య విస్తృత చర్చలు
భారత్–అమెరికా భద్రతా సహకారం మరింత బలోపేతంపై ప్రధాన దృష్టి
వాణిజ్యం, పెట్టుబడులు, కీలక సాంకేతిక రంగాలపై ద్వైపాక్షిక చర్చలు

2



## సర్కారు బడుల్లో బ్రేక్ ఫాస్ట్

టిఫిన్, పాలు అందించనున్న ప్రభుత్వం
జూనియర్ కళాశాలల్లో కూడా
తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం
గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు
తొలి విడతగా రూ.300 కోట్లు విడుదలకు గ్రీన్ సిగ్నల్
జూన్ 1 నుంచి ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభం

2



## కరీంనగర్ లో కొలిక్కి వచ్చిన కేంద్ర బలగాల గ్రూప్ సెంటర్ ఏర్పాటు

2

భూమిని కేటాయించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ
అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం
రుక్మాపూర్ లో 14 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన హర్కర వేణుగోపాల్‌రావు



హైదరాబాద్ వెలుతురు మే 23:

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపా ల్ రావు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన సందేశంలో మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత విజయాలు సాధిస్తూ ప్రజలకు సేవలందించాలని కోరుతూ ఆయన శుభాభినందన లు తెలియజేశారు.



## సర్ పేరుతో ఓట్లను తొలగిస్తే ఊరుకోం

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ వెల్లడి
ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీసే చర్యలకు కాంగ్రెస్ పార్టీ అంగీకరించదు
పశ్చిమ బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు చేర్చి 93 లక్షల ఓట్లు తొలగింపు
ఓటర్ల జాబితా మార్పుల కారణంగా టీఎంసీ ఓటమికి దారితీసిందని వ్యాఖ్య
తెలంగాణలో ఇలాంటి పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు అవసరమని అభిప్రాయం

2

## 10 ఏళ్ల బాలిక దారుణ హత్య .. స్పందించిన సీఎం విజయ్

కోయంబత్తూర్‌లో దుకాణానికి వెళ్లిన 10 ఏళ్ల బాలిక అదృశ్యం
అనంతరం చెరువులో బాలిక మృతదేహం గుర్తింపు
ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన, నిరసనలు
పోలీసులు రెండు నిందితులు కార్తీక్, మోహన్‌రాజ్‌ను అరెస్ట్ చేశారు
ఓ వ్యక్తి బైక్‌పై తీసుకెళ్లినట్లు దర్యాప్తులో కీలక ఆధారాలు
తీవ్రంగా ఖండించిన తమిళనాడు ముఖ్యమంత్రి

2



## సీఎస్ఆర్ భాగస్వామ్యంతో తెలంగాణ విద్యా రంగ అభివృద్ధి

ముందుకొచ్చిన ప్రముఖ సంస్థలు
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి భారీ సీఎస్ఆర్ నిధులు ప్రకటించిన సంస్థలు
సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖతో ఎంవోయూలు కుదిరిన ఒప్పందం
రహేజా, రామ్ కీ, యశోదా ఫౌండేషన్లు విద్యా రంగానికి సహాయం
జవహర్ నగర్ పాఠశాల అభివృద్ధికి రూ.19.66 కోట్ల సహాయం



2

# "రైతు చెమట చిందిస్తేనే ప్రజలకు బువ్వ దొరుకుతుంది"



ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం అంటే కేవలం అధికారాన్ని వినియోగించే వ్యవస్థ కాదు, ప్రజల కష్టసుఖాలకు అండగా నిలబడి, వారి జీవితాల్లో భరోసా నింపాల్సిన బాధ్యతాయుత సంస్థ. ముఖ్యంగా వ్యవసాయాధారిత దేశమైన భారతదేశంలో రైతు సంక్షేమం ప్రభుత్వ విధానాల హృదయంగా ఉండాలి. ఎందుకంటే రైతు బతికితేనే దేశం బతుకుతుంది. రైతు పొలంలో చెమట చిందిస్తేనే కోట్లాది కుటుంబాల పొయ్యిల్లో మంట వెలుగుతుంది. అలాంటి రైతు నేడు తనే పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రోడ్లపై ధర్నాలు చేయాల్సి వస్తుండటం, కొనుగోలు కేంద్రాల వద్ద రోజులు కాదు వారాల తరబడి పడిగాపులు కాయాల్సి రావడం, ఎండలో కాలిపోతూ వర్షం వస్తుందేమోనని ఆకాశం వైపు భయంగా చూడాల్సిన పరిస్థితి ఏర్పడటం మన పరిపాలనా వ్యవస్థ వైఫల్యానికి అత్యంత బాధాకరమైన నిదర్శనం.

దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక అని ప్రతి ప్రభుత్వం చెబుతుంది. రైతే అన్నదాత అని సభల్లో గొప్పలు చెబుతారు. కానీ రైతు నిజజీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తే ఆ మాటలు కేవలం రాజకీయ నినాదాలుగానే మిగిలిపోతున్నాయన్న భావన బలపడుతోంది. ఒకవైపు కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రాయితీలు, పన్ను మినహాయింపులు, భూముల కేటాయింపులు సులభంగా లభిస్తుంటే, మరోవైపు రైతు తన పంటకు కనీస మద్దతు ధర కోసం పోరాడాల్సి రావడం తీవ్ర విరుద్ధ దృశ్యం. రైతు అప్పుల బారిన పడి ఆత్మహత్యలకు పాల్పడుతుంటే, పెద్ద పెద్ద కంపెనీలు బ్యాంకులకు వేల కోట్ల బకాయిలు చెల్లించకపోయినా ప్రత్యేక రక్షణలు పొందుతున్నాయనే విమర్శలు సామాన్య ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని పెంచుతున్నాయి.

భారతదేశంలో రైతు ఆత్మహత్యల సమస్య అనేక దశాబ్దాలుగా కొనసాగుతోంది. పంట పెట్టుబడులు పెరగడం, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు అధికమవడం, వర్షాధార వ్యవసాయం, మార్కెట్ అస్థిరత, మధ్యవర్తుల ఆధిపత్యం, కనీస మద్దతు ధర అమలు లోపాలు, ఇవన్నీ కలిసి రైతును ఆర్థికంగా బలహీనుడిని చేస్తున్నాయి. పంట బాగుంటే ధర ఉండదు, ధర ఉంటే దిగుబడి ఉండదు. ఈ దుష్చక్రంలో రైతు జీవితమే నలిగిపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో "రైతు ఆత్మహత్యలూ ప్రభుత్వ హత్యలే" అనే నినాదం వినిపించడం వెనుక ఉన్న బాధను అర్థం చేసుకోవాలి. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు, వ్యవస్థపైన రైతు సమాజం వ్యక్తం చేస్తున్న ఆవేదన.

ఇక ఇటీవల దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు కూడా విస్తృత చర్చకు దారితీసింది. దేశభక్తి పేరుతో దిగుమతి వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయాలని ప్రజలకు సూచించడం వెనుక దేశ ఆర్థిక పరిస్థితులపై ఉన్న ఆందోళన స్పష్టంగా కనిపించింది. ప్రజలు దుబారా తగ్గించుకోవాలని, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని చెప్పడం ఒకవైపు సానుకూలంగా కనిపించినా, మరోవైపు ప్రభుత్వం తన బాధ్యతలను ప్రజల భుజాలపైకి నెట్టేస్తోందనే విమర్శలు కూడా వచ్చాయి. దేశ ఆర్థిక వ్యవస్థలో లోపాలు ఉంటే వాటిని సరిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ ఆర్థిక సంక్షోభాల భారం చివరకు సామాన్య ప్రజలపై, రైతులపై పడుతుండటం ఆందోళనకరం.

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు సమస్య రైతు జీవితంలోని అసలు వాస్తవాన్ని బయటపెడుతోంది. "రైతు చెమట చిందిస్తేనే తెలంగాణ ప్రజలకు బువ్వ దొరుకుతుంది" అనే మాట వాస్తవం. కానీ అదే రైతు తన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం, కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి కాపలా కాయాల్సి రావడం రైతాంగాన్ని తీవ్రంగా అవమానిస్తోంది. రైతు కష్టానికి గౌరవం ఇవ్వాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే భావన గ్రామాల్లో బలపడుతోంది.

ఈ ఏడాది తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి అయినప్పటికీ, కొనుగోళ్లు మాత్రం అత్యంత నెమ్మదిగా సాగుతున్నాయి. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 90 లక్షల టన్నుల కొనుగోలులో మే మధ్య నాటికి కేవలం 30 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేయగలగడం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి సరిపోతుంది. గత ఏడాది ఇదే సమయంలో కొనుగోళ్లు వేగంగా జరిగి రైతులకు చెల్లింపులు కూడా సకాలంలో అందాయి. అయితే ఈసారి మాత్రం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలుగా పేరుకుపోయినా అధికారులు స్పందించడం లేదు. తూకం ఆలస్యం, గన్నీ సంచుల కొరత, లారీల సమస్య, కూలీల లేమి — ఇవన్నీ రైతులపై మరింత భారంగా మారాయి.

మండుటెండలో రైతులు తమ ధాన్యం వద్దే పడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడైనా అకాల వర్షం వస్తే పంట తడిసిపోతుందేమోనని రైతులు రాత్రింబవళ్లు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు అప్పులు, మరోవైపు కుటుంబ ఖర్చులు, పిల్లల చదువులు, బ్యాంకు వడ్డీలు — ఈ భారాలన్నీ రైతు భుజాలపై పేరుకుపోతున్నాయి. రైతు తన పంట అమ్మకానికి నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తే అతని ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇది కేవలం కొనుగోలు జాప్యం కాదు; రైతు జీవన గౌరవాన్ని దెబ్బతీసే వ్యవస్థాపరమైన వైఫల్యం.

రాష్ట్రవ్యాప్తంగా కరీంనగర్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, నిర్మల్, నల్గొండ, అదిలాబాద్ వంటి జిల్లాల్లో రైతులు రోడ్డుపైకి రావడం సాధారణ విషయం కాదు. రైతు సాధారణంగా నిరసనలకు దూరంగా ఉంటాడు. అతను పొలాన్ని వదిలి రోడ్డు మీదకు వస్తే, అతని బాధ పరాకాష్టకు చేరిందని అర్థం. రాస్తారోకోలు, ధర్నాలు, ఆందోళనలు — ఇవన్నీ రైతు ఆవేదనకు ప్రతీకలు. "ఎండకు ఎండవోసుడు, మబ్బువడితే కుప్పవోసుడు" అని రైతులు చెబుతున్న మాటల్లో వారి నిరాశ, నిస్సహాయత స్పష్టంగా కనిపిస్తోంది.

ఇక్కడ ప్రధానంగా ప్రశ్నించాల్సింది ప్రభుత్వ యంత్రాంగం పనితీరు గురించే. గతంలో సజావుగా జరిగిన కొనుగోళ్లు ఈసారి ఎందుకు ఇంత దారుణంగా మారాయి? కొనుగోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేయలేదా? సరిపడా గన్నీ సంచులు, లారీలు, కూలీల ఏర్పాట్లు ఎందుకు చేయలేదు? రైతుల నుంచి ధాన్యం సేకరణకు సమగ్ర కార్యాచరణ ఎందుకు అమలు కాలేదు? ఇవన్నీ సహజంగానే ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. వ్యవస్థలో సమన్వయం లేకపోవడం, అధికారుల అలసత్వం, రాజకీయ ప్రాధాన్యతల మార్పు — ఇవన్నీ కలిసి రైతును ఇబ్బందుల్లోకి నెట్టేశాయి.

ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే రైతు ఎదుర్కొంటున్న ఈ కష్టాల పట్ల ప్రభుత్వంలో అత్యవసరత కనిపించకపోవడం. రైతు నిరసన చేస్తే కొద్దిసేపు స్పందించడం తప్ప, దీర్ఘకాలిక పరిష్కారాలపై స్పష్టత కనిపించడం లేదు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే రైతుకు కేవలం రుణమాఫీలు లేదా ఎన్నికల హామీలు సరిపోవు. మార్కెట్ భరోసా, సరైన నిల్వ వ్యవస్థ, సమయానికి కొనుగోలు, పారదర్శక చెల్లింపులు, పంట బీమా, నీటి భద్రత, శాస్త్రీయ సలహాలు — ఇవన్నీ సమగ్రంగా అమలు కావాలి.

దేశంలో పెరుగుతున్న కార్పొరేట్ ప్రభావం కూడా వ్యవసాయ రంగంపై ప్రభావం చూపుతోందనే అభిప్రాయం విస్తరిస్తోంది. మార్కెట్లపై పెద్ద కంపెనీల ఆధిపత్యం పెరుగుతున్న కొద్దీ చిన్న రైతు బలహీనపడుతున్నాడు. విత్తనాల నుంచి ఎరువుల వరకు, నిల్వల నుంచి మార్కెటింగ్ వరకు ప్రతి దశలో కార్పొరేట్ నియంత్రణ పెరుగుతుండటంతో రైతు స్వయం నిర్ణయాధికారం తగ్గిపోతోంది. రైతు కష్టపడి పండించిన పంటకు తగిన ధర రాకపోయినా, మధ్యవర్తులు మరియు వ్యాపార సంస్థలు మాత్రం లాభాలు పొందుతున్నాయనే విమర్శలు బలపడుతున్నాయి.

వ్యవసాయం కేవలం ఆర్థిక రంగం కాదు, అది కోట్లాది ప్రజల జీవనాధారం. రైతు సంక్షోభం అంటే దేశ ఆహార భద్రత సంక్షోభం. రైతు బలహీనపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. గ్రామాలు బలహీనమైతే దేశ ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటుంది. అందుకే రైతు సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవీయ కోణంలో చూడాలి. రైతు ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలి.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి. రైతుల ధాన్యాన్ని వెంటనే తూకం వేసి తరలించేలా చర్యలు తీసుకోవాలి. గన్నీ సంచులు, లారీలు, కూలీల కొరతను అత్యవసరంగా పరిష్కరించాలి. ధాన్యం తడిసిపోతే రైతుకు పూర్తి పరిహారం ఇవ్వాలి. కొనుగోలు కేంద్రాల్లో అధికారుల పర్యవేక్షణ పెంచాలి. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలి. ముఖ్యంగా రైతు గౌరవాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలి.

రైతు దేశానికి అన్నం పెడతాడు. కానీ అదే రైతు ఆకలితో, అప్పులతో, అవమానంతో బతకాల్సి వస్తే అది ఏ సమాజానికైనా సిగ్గుచేటే. రైతు గుండెల్లో పేరుకుపోతున్న బాధను వినకపోతే ఆ బాధ ఒకరోజు సామాజిక ఆగ్రహంగా మారుతుంది. ప్రభుత్వం రైతు సమస్యలను కేవలం పరిపాలనా అంశాలుగా కాకుండా జీవనమరణ సమస్యలుగా చూడాలి. లేకపోతే "లాభం కార్పొరేట్లకు... భారమంతా ప్రజలకే" అనే విమర్శ మరింత బలపడుతుంది.

ప్రజాస్వామ్యంలో చివరికి ప్రజలే అసలు యజమానులు. రైతు కష్టాన్ని గౌరవించే పాలన వచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. రైతు నవ్వితేనే దేశం నవ్వుతుంది. రైతు నిలబడితేనే ఆర్థిక వ్యవస్థ నిలబడుతుంది. అందుకే రైతు కళ్లలోని ఆవేదనను చూసి స్పందించే సమయం ఇది. లేదంటే భవిష్యత్తులో చరిత్ర కఠినమైన తీర్పు ఇస్తుంది.



మన్నారం నాగరాజు.
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

# కాంగ్రెస్ దళపతి మహేషన్న నాయకత్వం హస్తం జోరు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పేదలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పాలన అంటే ఏంటో చూపించిన పార్టీ కాంగ్రెస్. గాంధీ, నెహ్రూ కుటుంబం నుంచి ప్రారంభమైన ఆ సంక్షేమ సిద్ధాంతమే దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. తెలంగాణలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రధాన కారణం ఇదే. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మారు. ఎందుకంటే కాంగ్రెస్ మాట ఇస్తే అమలు చేస్తుందనే విశ్వాసం ప్రజల్లో ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆ హామీలు ఒక్కొక్కటిగా అమలవుతుండగా... పార్టీని గ్రామస్థాయి నుంచి గాంధీభవన్ వరకు క్రమబద్ధంగా నడిపిస్తున్న నాయకుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్.




తెలంగాణ రాజకీయాల్లో మహేశ్ కుమార్ గౌడ్ ఎదుగుదల సాధారణ విషయం కాదు. రాజకీయ వారసత్వం లేకుండా... గాడ్ ఫాదర్ లేకుండా... కేవలం కష్టంతో, పార్టీ పట్ల అంకితభావంతో ఎదిగిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. నిజామాబాద్ జిల్లా రహ్మత్‌నగర్ గ్రామం నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం నేడు టీపీసీసీ అధ్యక్ష పదవి వరకు చేరడం అనేది కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రేరణగా నిలిచింది. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడిన ఆయన... ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత పీసీసీ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ నమ్మకాన్ని గెలుచుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో కూడా జెండా వదలని నాయకుడిగా మహేశ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. పదవుల కోసం కాదు... పార్టీ కోసం పని చేసిన నాయకుడిగా ఆయన పేరు సంపాదించారు. అందుకే పార్టీ అధిష్టానం టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలను ఆయనకు అప్పగించింది. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్లడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రామ కమిటీల నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపారు.

"జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్", "సంవిధాన్ బచావో ర్యాలీ", "జనహిత పాదయాత్ర" వంటి కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా జనహిత పాదయాత్రలో ప్రజల సమస్యలను నేరుగా విని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ఆయన ప్రజా నాయకుడిగా మరోసారి నిరూపించుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో క్రమశిక్షణ, సమన్వయం, కార్యాచరణలో స్పష్టత ఆయన ప్రత్యేకతగా మారాయి.

ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతిరోజూ లక్షలాది మహిళలు ప్రయోజనం పొందుతున్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ వంటి నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయి. రైతులకు రైతు భరోసా, సన్న ధాన్యానికి బోనస్, మహిళలకు ఆర్థిక భరోసా వంటి కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు కొత్త అర్థం చెబుతోంది. ఈ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహేశ్ కుమార్ గౌడ్ పాత్ర కూడా అంతే కీలకం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమన్వయం చేస్తూ ప్రభుత్వం - పార్టీ మధ్య వారధిగా పనిచేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ... మరోవైపు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ సమతుల్య రాజకీయ శైలిని అవలంబిస్తున్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండడం, ప్రతి వర్గాన్ని కలుపుకుని వెళ్లడం, సామాజిక న్యాయం అంశాలపై స్పష్టమైన వైఖరి చూపడం ఆయన నాయకత్వానికి బలం. ప్రత్యేకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో మహేశ్ కుమార్ గౌడ్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. కులగణన నిర్వహణ, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్న కాంగ్రెస్ ఆలోచనను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందున్నారు. తెలంగాణ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు జాతీయ స్థాయిలో కూడా చర్చకు దారి తీసింది. ఒకప్పుడు విమర్శించిన రాజకీయ ప్రత్యర్థులే ఇప్పుడు అదే అంశాన్ని అనుసరించాల్సిన పరిస్థితి వచ్చింది. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు వివరించడంలో కూడా మహేశ్ ముందున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లే బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. పార్టీ కార్యకర్తలకు ఆయన కేవలం అధ్యక్షుడు కాదు... అందరివాడు అన్న భావన ఉంది. అందుకే మహేశ్‌ను కాంగ్రెస్ శ్రేణులు నాయకుడిగా మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్‌లో నేడు కనిపిస్తున్న క్రమశిక్షణ, సమన్వయం, కార్యాచరణ వెనుక మహేశ్ కుమార్ గౌడ్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుండగా... మరోవైపు పార్టీని క్రమబద్ధంగా బలోపేతం చేస్తూ కాంగ్రెస్‌కు సంస్థాగత శక్తిగా మహేశ్ నిలుస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ... సామాజిక న్యాయం, సంక్షేమం, సమానత్వం దిశగా తెలంగాణను ముందుకు నడిపించే నాయకత్వంలో ఆయన పేరు ప్రత్యేకంగా నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



మిద్దె శ్రీనివాసులు,
టీపీసీసీ కోఆర్డినేటర్,
గాంధీ భవన్, తెలంగాణ.

## యువతకు ఉద్యోగాలతో పాటు సాధికారత కల్పించే కార్యక్రమం 'రోజ్‌గార్ మేళా'

**: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**




- **సికింద్రాబాద్‌లో 19వ విడత 'రోజ్‌గార్ మేళా' కార్యక్రమం**
- **218 మందికి నియామక పత్రాలు అందజేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్ వెలుతురు 23 మే 2026:
నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు వారికి సాధికారత కల్పించే దిశగా 'రోజ్‌గార్ మేళా' కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపకల్పన చేశారని, 2022 నుంచి ఈ మేళాల ద్వారా లక్షలాది మంది యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 19వ విడత 'రోజ్‌గార్ మేళా' కార్యక్రమం శనివారం సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్ వేదికగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి శ్రీ కిషన్‌రెడ్డి హాజరై.. కొత్తగా కేంద్ర ప్రభుత్వంలోని ఆరు శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన 218 మంది యువతీయువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

'రోజ్‌గార్ మేళా'ను ఉద్దేశించి శ్రీ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలు, పీఎస్‌యూల్లో ఖాళీలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. ఇప్పుడు దేశ యువతీయువకులు ఉద్యోగార్థులుగా కాకుండా.. ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారని ఆయన పేర్కొన్నారు. అంకుర సంస్థలు సైతం లక్షలాది ఉద్యోగాలను కల్పిస్తున్నాయని, 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ద్వారా తయారీ రంగంలోనూ పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తున్నాయని గుర్తుచేశారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగం లభించడం ద్వారా 2030 ఏళ్లు దేశానికి సేవ చేసే అవకాశం లభించినందున, దేశాభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తమ కోసం ఎన్నో కష్టాలు పడిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయవద్దని, వారికి వృద్ధాప్యంలో తోడుగా ఉండాలని సూచించారు.

దేశవ్యాప్తంగా ఒకేసారి జరిగిన 19వ విడత రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ సిద్ధార్థ్ కటి, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లైనా పూర్తి కాని రోడ్డు

- **కంకర రోడ్డుతో రావులపల్లి గ్రామస్తుల ఇబ్బందులు**
- **తరచూ ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు**
- **ఈ నెలాఖరులోగా పనులు ప్రారంభిస్తామన్న అధికారులు**




శంకర్పల్లి, వెలుతురు మే 23 :

రావులపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి రావులపల్లి కలాన్ గ్రామం వరకు రోడ్డు అధ్వాన్నంగా తయారైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు కా గా అప్పట్లో రోడ్డును తవ్వి వదిలేశారని, ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వ చ్చాక రోడ్డు నిర్మాణానికి మరో రెండు కోట్లు నిధులు విడుదల చేసిందని పేర్కొన్నారు. చేవెళ్ల ఎ మ్మెల్యే కాలె యాదయ్య ఎంతో అట్టహాసంగా రో డ్డు నిర్మాణ పనులను ప్రారంభించారని, తమ గ్రా మానికి రోడ్డు త్వరలో పూర్తవుతుందని సంతోషపడ్డాడమని గ్రామస్తులు తెలిపారు. కానీ వారిసం తోషం ఎక్కువ కాలం నిలబడలేదు. ఎట్టకేలకు కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి కంకర పోసి చదును చేసి వదిలేశాడని స్థానికులు తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో రోడ్డు పనులు కొనసాగుతుండగా రోడ్డు పనులు మూడు అడుగులు ముందుకు ఆరడుగులు వెన క్కు చందాన మూడేళ్లు గడుస్తున్నా రోడ్డు పనులు పూర్తి కాలేదని, ప్రతినిత్యం శంకరపల్లికి రావాలన్నా శంకర్పల్లి నుంచి గ్రామానికి వెళ్లాలన్న కంకర రోడ్డు పైనుంచి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు. రాత్రి పూట ప్రయాణం వారి పాలిట శాపంగా మారుతుందని, ఒక్కోసారి ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

- త్వరలో పనులు ప్రారంభిస్తాం
- చేవెళ్ల పంచాయతీ రాజ్ డీఈ గణేష్

రావులపల్లి కలాన్ గ్రామానికి వెళ్లే రోడ్డు కంకర రోడ్డు పూర్తయింది. తారు రోడ్డు వేయాల్సి ఉంది. తారు రోడ్డు వేయాలంటే బీటీ రేట్లు పెరిగిపోయినందున ప్రస్తుతం మంజూరై ఉన్న రూ.2.50 కోట్ల నిధులు సరిపోవడం లేదు. సుమారు మూడున్నర కిలోమీటర్ల దూరం తారు రోడ్డు వేయడా నికి సుమారు 50 లక్షలు
అవసరమవుతాయి. ఇదే విషయం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి ఈ నెలాఖరులోగా తారు రోడ్డు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. లేదంటే ప్రస్తుతం ఉన్న నిధులతో ఎంతవరకు రోడ్డు పూర్తయితే అంతవరకు పనులు చేస్తాం.

- మూడేళ్లు అవుతుంది
- మహేష్, రావులపల్లి కలాన్

ఎమ్మెల్యే ఎలక్షన్లకు ముందు నుంచి అధికారులు ప్రజాప్రతినిధులు ఊరిస్తూ వచ్చా రు. ఎలక్షన్లకు ముందు ఎలక్షన్లు కాగానే రోడ్డు పనులు ప్రారంభమవుతాయన్నారు. ఎన్నికలయ్యాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చింది. ఎమ్మెల్యే రోడ్డు పను లు ప్రారంభిస్తే ఎంతో సంతోషపడ్డాం. కానీ కంకర పోసి వదిలేశారు. కంకర రోడ్డుపై మూడు కిలోమీటర్ల ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుంది. ప్రతినిత్యం గ్రామస్తులు రైతులు విద్యార్థులు ఇదే రహదారిపై శంకర్పల్లికి వెళుతుంటారు. కంకర రోడ్డుపై ద్విచక్ర వాహనంపై వెళ్లాలంటే తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయి. సంబంధిత అధికారులు స్పం దించి వెంటనే తారు రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలి.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో ఆడెపు ప్రశాంత్ కు సీఎం సహాయనిధి 1లక్ష 75 వేల రూ ఎల్ఓసి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- **సీఎం సహాయనిధి పేద ప్రజల వైద్యానికి వరంలాంటిది కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్**




మంచాల వెలుతురు మే 23:

మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన ఆడెపు ప్రశాంత్ తండ్రి బాలకృష్ణ అనారోగ్యంతో నగరంలో నిమ్స్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటున్నాడు వైద్యానికి సరిపడా డబ్బులు లేక ఇ బ్బందులు పడుతూ ఆడెపు బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానిపాటి వెంకటేష్ దృష్టికి తీ సుకురావడంతో వెంటనే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి కింద 1లక్ష 75 వేల రూపాయలు ఎల్ ఓ సి ఇవ్వడంతో ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరా జ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానిపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన డబ్బుల ఎల్ ఓసి పత్రాన్ని ఆడెపుప్రశాంత్ తండ్రి బాలకృష్ణ కు అందజేశారు సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు నూకంబాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ సీఎం సహా యనిది డబ్బులు వైద్యం చేయించుకోలేని పేద ప్రజలకువరం లాంటిది అనిఅన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుంది గ్రామంలో ప్రజలకు ఎలాంటి అనారోగ్యానికి గురైన సీఎం సహాయనిధి ఆరోగ్యశ్రీ పథకాలు అండగా ఉంటాయి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న పేద ప్రజలు ఈపథకాలను సద్వినియోగం చేసుకోవాలి అనిఅన్నారు అని అన్నారు ఈకార్య క్ర మంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం నాయకుడు రావులభాష నాయకులు వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మార సురేష్ దాసరమోని అశోక్ ముదిరాజ్ ఆరుట్ల గ్రామయూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆడెపు మధు కా సుల యాదయ్య జక్కుల యాదగిరి ముదిరాజ్ మాడపాకుల క్రిష్ణ,మణిపాటి బుగ్గరాములు శివ శంకర్ పూజారి ప్రభాకర్ ముదిరాజ్ ఆడెపు బాలకృష్ణ కాసుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## అవినీతి అధికారుల వెనుక ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేయాలి :సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి మే 23:

మేడ్చల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ వంశి మోహన్ 100 కోట్ల పైబడి అవినీతిని కనిపెట్టిన ఏసీబీ అధికారులు దానికి ప్రధానమైన కారకులను కూడా కనిపెట్టి అవినీతిపరులను కటకటాల వెనకాలకు పంపించాల్సిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ నేడు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మేడ్చల్ జిల్లాలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఆయా మండలాల్లో కబ్జాలకు గురైందని, ఆ కబ్జాలు ఏ ఒక్కరి వల్ల సాధ్యం కాదని దాని వెనకాల ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల హస్తం లేకుండా జరగదన్నారు. గతంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన ఆమెయ్ కుమార్, ఇప్పటి డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్, మొన్న అరెస్ట్ అయిన జలమండలి అధికారి అనంతలక్ష్మి కుమార్ లాంటివారు అనేకమంది అవినీతికి పాల్పడడం వారి దగ్గర వందల కోట్ల విలువైన డబ్బులు స్థలాలు వస్తువులు దొరకడం చూస్తుంటే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి ఎంత విస్తరించిందో అర్థం అయిందని కావున ఏసీబీ అధికారులు అవినీతిలో దొరికిన ప్రభుత్వ అధికారులపై మాత్రమే దృష్టి పెట్టకుండా వారికి సహకరించిన ప్రతి ఒక్కరిని చట్టరీత్యా శిక్షించాలని కోరారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి వాటిని ప్లాట్లుగా మార్చి బిల్డింగులుగా చేసేందుకు రెవెన్యూ వ్యవస్థ, మున్సిపల్ వ్యవస్థ, ఎలక్ట్రికల్ వ్యవస్థ, వాటర్ వర్క్స్ వ్యవస్థ లు అవసరమైతయని కాబట్టి పై అధికారులు చేసిన అవినీతిలో ఈ వ్యవస్థల నుండి ఎవరో ఒకరు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సహకార అందించాల్సిందేనని అలాంటి వారిని గుర్తించి శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు.దొరికిన అధికారులను మాత్రమే శిక్షిస్తే అవినీతిని రూపుమాపలేమని దానికి అసలు కారణమైనటువంటి కారకులను గుర్తించి శిక్షిస్తే భవిష్యత్తులో అవినీతిని రూపుమాపవచ్చు అని అన్నారు.

## మంచాల లోఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరణ

- **అర్హులైన ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
- **అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్లు మంజూరు అవుతాయి**
- **కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి**



మంచాల వెలుతురు మే 23:

మంచాలమండలం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2 తేదీ రోజు రెండు లక్షల పెన్షన్లు మంజూరు చేస్తాం అర్హులైన వారందరూ 23వ తేదీ నుండి 25వతేదీ వరకు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం పిలుపునివ్వడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి ఆదేశాలమేరకు గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రతిగడపకు వెళ్లి పెన్షన్ల దరఖాస్తులు స్వీకరించాలి అనిఆదేశాలు ఇవ్వడంతో మంచాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతిఇంటికి వెళ్లి అర్హులైన వారి అం దరి దగ్గర పెన్షన్ల దరఖాస్తులు స్వీక రించిన కాంగ్రెస్ పార్టీ నా యకులు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు ఎడ్మనరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలోప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొన సాగుతుంది అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహాలకు ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇండ్లు రైతులకు ఉచిత కరెంటు 2లక్షల రుణమాఫీ ఇంకా ఎ న్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ 2లక్షల కొత్త పెన్షన్ల మంజూరుకు శ్రీకారం చుడుతున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్నారు మంచాల మండలంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం అని అన్నారు ఎ మ్మెల్యే సహకారంతో అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం అని అన్నారు అర్హులైన ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభు త్వ లక్ష్యం అని అన్నారు ఈకార్యక్రమంలో మంచాల గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉ పసర్పంచ్ పందుల లింగంగౌడ్ వార్డుసభ్యులు గ్యార జంగయ్య గడ్డం బాబయ్య పారిజాత కృష్ణ పారిజాత దూసరి కుమార్ కల్పన మాజీ ఎంపిటిసి రావుల మల్లయ్య సీనియర్ నాయకులు నా రెడ్డి హరి కిషన్ రెడ్డి ప్రేమాకర్ రెడ్డి ఏరుకొండ రాములు యలమోని యాదయ్య ముదిరాజ్ ఏర్పుల నరసింహ ఆవ రమేష్ కొల్లోజు విష్ణుచారి గడ్డం మహేష్ గడ్డం శ్రీకాంత్ కొల్లోజు నరేంద్రచారి రావులఆనంద్ శరత్ చంద్ర ఏర్పుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సర్వీస్ రిజిస్టర్ డిజిటలైజేషన్ గడువు పొడిగించాలి





- **హౌస్ లిస్టింగ్, జనగణన విధుల్లో ఉపాధ్యాయులు బిజీ**
- **టి యు టి ఎఫ్ విజ్ఞప్తి**

శంకర్ పల్లి, వెలుతురు మే 23 :

ప్రభుత్వ ఉద్యోగుల సేవా రికార్డుల్లో పారదర్శకత, సమర్థ నిర్వహణ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వీస్ రిజిస్టర్ డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వాగతించింది. అయితే ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి నిర్ణయించిన గడువును 3105 2026 నుండి 30062026 వరకు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టి యు టి ఎఫ్ నాయకులు కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని శాఖలు మే 31 నాటికి ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్ల డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల సేవా రికార్డుల్లో నియామకాలు, ప్రొబేషన్ ప్రకటనలు, పదోన్నతులు, బదిలీలు, సెలవుల మంజూరు, వేతన సవరణలు, ఇంక్రిమెంట్లు తదితర అనేక అంశాలకు సంబంధించిన వివరాలు ఇంకా పెండింగ్లో ఉన్నాయని టి యు టి ఎఫ్ పేర్కొంది. డిజిటలైజేషన్కు ముందు రికార్డులను సమగ్రంగా పరిశీలించి, నవీకరించి, ధృవీకరించి, సరిచేయడం అత్యవసరమని సంఘం అభిప్రాయపడింది. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్, జనగణన కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండటంతో అదనపు పనిభారం ఏర్పడిందని తెలిపింది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత గడువులోపు డిజిటలైజేషన్ పూర్తి చేయడం కష్టసాధ్యమని పేర్కొంది. తొందరపాటు కారణంగా సర్వీస్ రిజిస్టర్లలో తప్పులు చోటుచేసుకునే అవకాశం ఉండి, భవిష్యత్తులో ఉద్యోగుల సేవా వివరాలపై ప్రభావం పడవచ్చని టి యు టి ఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. అందువల్ల పాఠశాలలు, కార్యాలయాలకు రికార్డుల పరిశీలన మరియు సవరణకు తగిన సమయం కల్పించాలని కోరింది. ఈ మేరకు తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం, ప్రధాన కార్యదర్శి పాటిమీది రఘునందన్ రెడ్డి ప్రభుత్వాన్ని గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

## హయాతనగర్ లో ఘనంగా హైదరాబాద్ జోన్ 2 నారాయణ ప్రధానోపాధ్యాయుల సమావేశం

హయాతనగర్ వెలుతురు మే 23:



హైదరాబాద్ జోన్ 2 నారాయణ ప్రధానోపాధ్యాయుల సమావేశం హయాత్నగర్ లో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఏర్పాటు గురించి చర్చిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, అదేవిధంగా అకాడమిక్ సంవత్సరాన్ని ఏ విధంగా నడపాలి తదితర విషయాలపై చర్చించడం జరిగింది, గత సంవత్సరం మంచి మార్కులు సాధించడంతో ప్రధానోపాధ్యాయులను ప్రోత్సహించి, వచ్చే సంవత్సరం ఇంతకంటే మంచి ఫలితాలను తీసుకునిచ్చే విధంగా కష్టపడాలని నారాయణ విద్య సంస్థలు పేరును అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీఎం గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇంత చక్కనైన సమావేశాన్ని ఏర్పాటు చేసిన మేనేజ్మెంట్ కు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈ సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జోన్ 2 ప్రిన్సిపల్స్ కి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమంలో ఏజీఎం రవీంద్రబాబు, హేమాంబర్, మనోహర్ రెడ్డి, ఆర్. ఎన్.డి స్ శివాంజని, మహేశ్వరి, మీనా మరియు కో ఆర్డినేటర్స్ ప్రిన్సిపల్స్, సాఫ్ట్ స్కిల్స్, హెచ్ఆర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో 9,10 ఇంటర్మీడియట్ లో విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవాలి

- **టీఎస్ యుటిఎఫ్ మంచాల మండలం అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్**



మంచాల వెలుతురు మే 23:

మంచాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంచా లలో 9,10,ఇంటర్ మీడియట్ లో విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవాలని మంచాల మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఆజ్మత్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో ప్రస్తుతము 9వతరగతి నుంచి ఇంటర్మీడియట్ కి సంబం ధించి ప్రవేశాలు జరుగుతున్నాయని అయన అన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంచాలలో.ఇంటర్మీడియట్లో ఎం.పీ.సీ.ఎంపీసీ బైపిసి సిఇసి హెచ్ఎసి ఒకేషనల్ కోర్స్ ఎమ్.ఎల్.టి తదితర కోర్సులు ఉంటాయని ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం లో భోదన ఉంటుందని ఆయన తెలియజేశారు విద్యార్థులు అందరూ ప్రభుత్వ జూనియర్ కళా శాల మంచాల పబ్లిక్ స్కూల్ లో చేరి ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేయాలని ఆయన అన్నారు పాఠశాల విద్యార్థులతో పాటుగా జూనియర్ కళాశాలవిద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన ము వారానికి మూడు రోజులు గ్రుడ్లు ఉచిత పుస్తకాలు ఇస్తారని ఆయన తెలియజేశారు కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య మరియు కళాశాల ఉపన్యాసకులు అందరూ విద్యార్థుల అభివృద్ధికి బా గా కృషి చేసి మంచి ఫలితాలు సాధిస్తున్నారు అని అన్నారు అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందుతాయని ఆయన అన్నారు

# సంఘం...శరణమ్...గచ్ఛామి

**సంఘజీవిగా ఉన్నపుడే మానవ మనుగడ : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మే 23:

శనివారం జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ లోని రాంకీ వన్ హార్మనీ అపార్ట్మెంట్స్ క్లబ్ హౌస్ లో ప్రగతి నగర్ ఆర్యవైశ్య యువజన సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో నన్ను మూడుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిపించడంలో నియోజకవర్గ ప్రజలతోపాటు ఆర్యవైశ్య కుల బాంధవుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కృపతో వివిధ ప్రాంతాలలో మాత వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణాలు చేపట్టామని, రానున్న రోజుల్లో కూడా వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. నూతనంగా ఏర్పాటైన ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు సేవా కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, నాయకులు బొబ్బ శ్రీనివాస్, మహమ్మద్ సలీం, మహిళా నాయకురాలు కృష్ణమంజరి, ప్రగతినగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు మాదారపు శ్రీనివాస్ గుప్తా, యువజన సంఘం నూతన అధ్యక్షులు గుంతా ప్రశాంత్ గుప్తా, కార్యదర్శి దుగ్గి ప్రదీప్ గుప్తా, కోశాధికారి అలిగందుల అనిల్ కుమార్, పి ఆర్ ఓ నంగునూరు శ్రీకర్ గుప్తా, ఉపాధ్యక్షులు దొడ్డ పవన్, మాదారపు కార్తీక్, సంయుక్త కార్యదర్శి లింగమల్లు సాయి కృష్ణ, క్రీడా కార్యదర్శి గుడికందుల అభిషేక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## దత్తానగర్‌లో సీసీ రోడ్డు పనుల్లో వేగం పెంచండి

- కాంగ్రెస్ సీనియర్ నేత జీ రామన్ గౌడ్ సూచన
- డ్రైనేజీ, తాగునీటి పనులు పూర్తి చేయాలని ఆదేశం



హైదరాబాద్ వెలుతురు మే 23:
హిమాయత్‌నగర్ డివిజన్ పరిధిలోని దత్తానగర్‌లో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు పనుల నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి. రామన్ గౌడ్ స్థానికంగా పర్యటించారు. జలమండలి మేనేజర్ మున్నావర్‌తో కలిసి ఆయన ప్రాంతాన్ని పరిశీలించి, రోడ్డు నిర్మాణానికి ముందు డ్రైనేజీ మరియు తాగునీటి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకటి లేదా రెండు రోజులలో పెండింగ్‌లో ఉన్న తాగునీరు, డ్రైనేజీ పనులను పూర్తిచేసి అనంతరం నూతన సీసీ రోడ్డు వేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు నిర్మాణం పూర్తైన తర్వాత మళ్లీ తవ్వకాల అవసరం రాకుండా సమన్వయంతో పనులు చేపట్టాలని జలమండలి అధికారులను ఆదేశించారు.
ప్రాంత ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని జి. రామన్ గౌడ్ తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. స్థానిక బస్తీవాసుల సమస్యలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నయీం, జాకీ, శ్రీనాథ్, జస్వాల్, సాయి, అభిషేక్, రణధీర్ పాల్గొన్నారు. అలాగే బస్తీవాసులు అహ్మద్, ఇస్మాయిల్, సన్నీతో పాటు జలమండలి అధికారి సుబ్బయ్య, కవిత తదితరులు హాజరయ్యారు.

## బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా. బానోతు కృష్ణ నాయక్



వెలుతురు మహబూబాబాద్
వెలుతురు మే 23:
బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర పదాధికారులను, కార్యవర్గాన్ని నియమించారు.
డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ పట్టణం చోక్లతండాకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ తెలంగాణ ఉద్యమకారుడు డా. బానోతు కృష్ణ నాయక్ ఈ సందర్భంగా వారి నియామకం కోసం సంహరించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి మరియు నా బీజేపీ కుటుంబ సభ్యులందరికి హృదయ పూర్వక ధన్యవాదములు ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకోపోతున్నది తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ డబల్ ఇంజన్ సర్కార్ తీసుకోరావడానికి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. నాతోపాటు నియామకమైన నూతన ఎస్టి మోర్చా రాష్ట్ర పదాధికారులకు మరియు రాష్ట్ర కార్యవర్గానికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు

## అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



అమీన్పూర్ వెలుతురు మే 23:
అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలలో మూడు కోట్ల 66 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు కోట్ల 66 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి శంకుస్థాపన చేసిన అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ గారు. ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలో మిన్పూర్ బీరంగూడ డివిజన్లను ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని ఆయన తెలిపారు. హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు.

## బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా భూక్యా నరేష్ నాయక్ నియామకం



చౌటుప్పల్ వెలుతురు మే 23:
నూతన బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కమిటీ నియామకం భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భువనగిరి మండలం రెడ్డి నాయక్ తండ గ్రామానికి చెందిన భూక్య నరేష్ నాయక్ గారిని బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులురవి నాయక్ గారు నియమించడం జరిగింది. బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు భూక్యా నరేష్ నాయక్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు గారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గారు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియచేస్తూ నా శక్తి మేర పార్టీ బలోపేతానికికృషి చేస్తూ రాబోయే కాలంలో గిరిజన సమస్యలపై పోరాడుతానని అన్నారు. గతంలో తుర్కపల్లి జడ్పిటిసిగా పోటీ చేశాను రెండు పర్యాలు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా. రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధిగా పనిచేశాని తెలియచేయడం జరిగింది.

## దేశంలో తొలి ఏఐ ఫిర్యాదు యాప్‌ను ఆవిష్కరించిన సీపీ సజ్జనార్

- హైదరాబాద్‌లో తొలి ఏఐ ఆధారిత పోలీస్ ఫిర్యాదు యాప్ ఆవిష్కరణ
- 'ఏఐ కాప్‌రైటర్' యాప్‌ను ప్రారంభించిన సీపీ సజ్జనార్
- 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే సదుపాయం
- వాయిస్‌ను వెంటనే టెక్ట్స్‌గా మార్చే ఏఐ టెక్నాలజీ ఫిర్యాదు వివరాలు
- ఆటోమేటిక్‌గా పీడీఎఫ్‌గా సేవ్ వలస కార్మికులు, మహిళలకు పెద్ద ఊరటగా యాప్
- భాష సమస్యలు తొలగించడమే లక్ష్యమన్న పోలీస్ శాఖ
- హైదరాబాద్‌లో 80కి పైగా స్టేషన్లలో ప్రారంభం
- ఎఫ్ఐఆర్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసే అవకాశం
- బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్‌తో యాప్ అభివృద్ధి




హైదరాబాద్ వెలుతురు మే 23:
దేశంలోనే తొలి ఏఐ ఆధారిత పోలీస్ ఫిర్యాదు నమోదు వ్యవస్థగా 'ఏఐ కాప్‌రైటర్' యాప్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా పౌరులు తమ ఫిర్యాదులను సులభంగా, వేగంగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతను పోలీస్ సేవల్లో వినియోగించడంలో ఇది ఒక కీలక ముందడుగు అని పేర్కొన్నారు.
ఈ యాప్ ప్రత్యేకత ఏమిటంటే, 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉంది. పౌరుడు తనకు అనుకూలమైన భాషలో చెప్పిన విషయాలను యాప్ వెంటనే టెక్ట్స్‌గా మార్చి సంబంధిత భాషలోకి అనువదిస్తుంది. దీంతో భాష సమస్య కారణంగా ఫిర్యాదు నమోదు చేయలేని పరిస్థితులు ఇకపై ఉండవని అధికారులు తెలిపారు.
ఫిర్యాదు నమోదు అయిన వెంటనే అన్ని వివరాలు ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఇందులో ఉంది. ఇది కేసు నమోదు ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా చేస్తుందని సీపీ సజ్జనార్ వివరించారు. డిజిటల్ రికార్డింగ్ వల్ల తప్పిదాలు తగ్గుతాయని కూడా ఆయన పేర్కొన్నారు.
వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులు వంటి వర్గాలకు ఈ యాప్ పెద్ద ఊరట కలిగిస్తుందని పోలీస్ శాఖ భావిస్తోంది. భాష తెలియకపోవడం వల్ల ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు ఇకపై ఉండవని అధికారులు తెలిపారు. భాష న్యాయానికి అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతో ఈ ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్టు చెప్పారు.
ప్రస్తుతం ఈ యాప్‌ను తొలుత హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్ స్టేషన్లలో అమలు చేయనున్నట్టు ప్రకటించారు. పౌరులు స్టేషన్‌కు వెళ్లిన వెంటనే ఫిర్యాదు నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయగలుగుతారని తెలిపారు. దీనివల్ల ఎఫ్ఐఆర్ నమోదు మరింత సులభం, ఖచ్చితంగా మారుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ యాప్‌ను బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ సహకారంతో అభివృద్ధి చేసినట్టు పోలీసులు వెల్లడించారు. పోలీసింగ్ వ్యవస్థను ఆధునికీకరించడంలో ఇది ఒక కొత్త మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని డిజిటల్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నట్టు తెలిపారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పై అసత్య కథనాలు ప్రచారం చేసిన బిగ్ టీవీ చైర్మన్ విజయ్ రెడ్డి దిష్టిబొమ్మను బషీర్బాగ్ చౌరస్తాలో దగ్ధం చేయడం జరిగింది

- అసత్య కథనాలు ప్రచారం చేసిన బిగ్ టీవీ చైర్మన్ విజయ్ రెడ్డి యావత్ బీసీలకు క్షమాపణ చెప్పాలి
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్



హైదరాబాద్ వెలుతురు మే 23:
టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై ఒక అగ్రకుల ఛానల్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తు బషీర్బాగ్ చౌరస్తాలో బీసీ సంఘాల అధ్వర్యంలో బిగ్ టీవీ చైర్మన్ విజయ్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. బీసీలను రాజకీయంగా అణచివేయాలనే కుట్రలో భాగమే బిగ్ టీవీ ఛానల్ కల్పిత కథనాలు ప్రసారం చేస్తుందనీ బీసీల మనోభావాలను దెబ్బ తీస్తూ, ఆత్మ గౌరవాన్ని కించపరుస్తున్న అగ్రకుల బిగ్ టీవీ ఛానల్ తెలంగాణ నుండి బహిష్కరిస్తున్నం.24 గంటల్లో బీసీలకు బిగ్ టీవీ ఛానల్ యజమాన్యం క్షమాపణ చెప్పాలి లేదంటే ఛానల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.మహేష్ కుమార్ గౌడ్ నీతి నిజాయితీ గల నాయకుడు, నిప్పులాంటి వ్యక్తిపై నిందారోపణలు చేయడం సిగ్గుచేటు. అగ్రకుల నేతలను ప్రశ్నించే దమ్ము లేని బిగ్ టీవీ ఛానల్ కు, బీసీలను సమాజంలో దోషులుగా నిలబెట్టాలని చూస్తుంది.బిగ్ టీవీ ఛానల్ కుట్రలను సాగనివ్వం, బీసీల జోలికి వస్తే బీసీల తడాఖా చూపిస్తాం.పిసిసి పగ్గాలు చేపట్టిన తర్వాత బీసీల పక్షాన నిలబడినందుకే మహేష్ కుమార్ గౌడ్ ను అగ్రకుల నేతలు టార్గెట్ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కులగనన, పార్టీ పదవులు బడుగులకు 70% కేటాయింపు, ఉప ఎన్నికలలో బీసీలకు బి ఫామ్ లు ఇచ్చినందుకే మహేష్ గౌడ్ పై కొద్దిమంది కక్ష కట్టిండ్రని లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ గణేష్ చారి, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ జేఏసీ కో చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ జేఏసీ కో చైర్మన్ ఉప్పరి శేఖర్ సగర, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, కాటేపల్లి వీరస్వామి, దితి మల్లయ్య, గూడూరు భాస్కర్ మేరు, తారకేశ్వరి, ఇంద్రం రజక, వరుణ్ కుమార్ గౌడ్, ఉదయ్ నేత, గౌతమి, నరసింహ చారి, శ్రీనివాస చారి, మణికంఠ, గౌతమ్ ప్రజాపతి, బండి గారి రాజు గౌడ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు..

## చిన్న వయసులోనే వెయిట్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించి నల్గొండ జిల్లాకు గర్వకారణంగా నిలిచిన గుడుగుంట్ల సాహితి




నల్లగొండ జిల్లా వెలుతురు మే 23:
తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ నెలలో నిర్వహించిన సీఎం CUM2025 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 95 కిలోల విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన నల్గొండ జిల్లా యువ క్రీడాకారిణి గుడుగుంట్ల సాహితీ ను నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ బడుగు గారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.
గుడుగుంట్ల సాహితి , శ్రీనివాస్ గారి కుమార్తె, దుగ్గేపల్లి గ్రామం, త్రిపురారం మండలం, నల్గొండ జిల్లా నివాసి. చిన్న వయసులోనే క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.
ఈ సందర్భంగా జిల్లా అధికారులు, గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు మరియు క్రీడాభిమానులు సాహితిని అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## బిగ్ టీవీ కాదు అది అసత్య కథనాలు ప్రచారం చేసే బ్రోకర్ టీవీ



- బలహీన వర్గాలకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులుగా ఉంటే ఓర్వలేక పోతున్న అగ్రకుల మీడియా
- బిగ్ టీవీ యాజమాన్యం యావత్ బీసీలకు క్షమాపణలు చెప్పాలి
- లేకపోతే బిగ్ టీవీ పై దాడి చేస్తాం.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ హెచ్చరిక

హైదరాబాద్ వెలుతురు మే 23:
టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీద అగ్రకుల మీడియా బిగ్ టీవీ అసత్య కథనాలు ప్రచారం చేస్తూ బీసీల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 నెలల పదవీకాలంలో డిజాస్టర్ ప్రెసిడెంట్ అంటూ ఆరోపణలు చేస్తున్నారని ఒక బీసీ బిడ్డ పీసీసీ అధ్యక్షుడు అయితే ఓర్వలేక పోతున్నారని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడు అయ్యాకే తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలిచారని ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ మరియు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరియు బీసీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకునీ పిసిసి అధ్యక్షులుగా తన సత్తా చాటాడని అన్నారు. ఇన్ని రోజులు లేని గాంధీభవన్ ఇప్పుడే ఈ బ్రోకర్ మీడియా కి గుర్తు వచ్చిందా అన్నారు. అందరి ఎమ్మెల్యేలకు ఉన్నట్లుగానే ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పిసిసి అధ్యక్షునికి క్వార్టర్ కేటాయించారని దానిని కూడా భూతద్దంలో చూస్తూ అసత్య కథనాలతో ప్రచారం చేస్తున్నారని బిగ్ టీవీ యాజమాన్యం వెంటనే యావత్ బీసీలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో బిగ్ టీవీ ఆఫీస్ ముట్టడిస్తామని లింగం గౌడ్ హెచ్చరించారు

# కళ్ళేం నైనీష రెడ్డి పుట్టినరోజున అన్నదానం



**నార్కట్ పల్లి వెలుతురు మే 23:** నార్కెట్‌పల్లి చౌటబాయ్ గ్రామానికి చెందిన కళ్ళేం నరేందర్ - మమత దంపతుల కుమార్తె కళ్ళేం నైనీష రెడ్డి పుట్టినరోజు సందర్భంగా "మనం స్వచ్ఛంద సంస్థ"లో 559వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది నిరుపేదలు, నిరాశ్రయులు, బాటసారులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళ్ళేం నరేందర్ మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ధైద నాగరాజు మాట్లాడుతూ ఇంట్లో జరిగే ముఖ్యమైన వేడుకలను కేవలం గుడుల్లోనే కాకుండా పేదలు, అభాగ్యులు ఉన్న చోట దానధర్మాలు చేయడం ద్వారా నిజమైన మానవత్వాన్ని చాటవచ్చన్నారు. దేవుడు ప్రతి మంచి పనిని చూస్తాడని, సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం గొప్ప పుణ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంల శివ, గుంటూరి ఈశ్వర్ రావు, విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యకాల్ల కు నిప్పు ప్రమాద వశాత్తు మోటార్లు స్టార్టర్లు దగ్ధం



**మోత్కూరు, మే 23, (వెలుతురు న్యూస్):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో మోటార్లు స్టార్టర్లు దగ్ధమయ్యాయి. బాధితులు పుల్లయ్య, హేమలతకు చెందిన వరి పొలం సమీపంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వ్యవసాయ బావి వద్ద ఉన్న కరెంటు మోటర్, స్టాటర్ పూర్తిగా దగ్ధమయ్యాయి.స్థానికుల వివరాల ప్రకారం.. సుమారు కిలోమీటర్ దూరంలో ఎవరో ఆకతాయిగా వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో గాలికి మంటలు వేగంగా వ్యాపించి పుల్లయ్య, హేమలత పొలం వరకు చేరుకున్నాయి. దీంతో వ్యవసాయ బావి వద్ద ఉన్న విద్యుత్ మోటర్, స్టాటర్ మంటల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయి.ఈ ఘటనలో సుమారు రూ.1 లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతులు తెలిపారు. మంటలను గమనించిన స్థానిక రైతులు, గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. లేకపోతే మరింత ఎక్కువ నష్టం జరిగేదని తెలిపారు.వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని మోటర్లు స్టార్టర్లు గడ్డివాములు దగ్ధమై నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# నిలిచిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలంటూ ఏఐఎస్ఎఫ్ ధర్నా



**మోత్కూర్, మే 23 వెలుతురు న్యూస్:** మోత్కూర్ నుంచి రాజన్నగూడెం వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ మాట్లాడుతూ, రహదారి పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు గుంతలమయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఎన్నికల సమయంలో మోత్కూర్ మున్సిపాలిటీని దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటికీ రోడ్డు సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు చొరవ తీసుకుని రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, అలాగే మోత్కూర్ భువనగిరి రూట్‌లో నడిచే బస్సులను రాజన్నగూడెం స్టేజి వద్ద ఆపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు జిట్టా గౌతమ్ మాట్లాడుతూ, సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేస్తే ప్రజలు, విద్యార్థులను ఏకం చేసి విడతల వారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చిప్పలపల్లి నవీన్, సువ్వి కరుణాకర్, రవి, మహావీర్, కొంగరి నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు





**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 23:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి గుండాల నరసింహ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, భమిటిక శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్, పిట్ట రామ్ రెడ్డి, ఉపసర్పంచ్ మోటే రమేష్, మోటే మహేష్, ఎండి నాసర్, సాల్వేరు అశోక్, దిండిగల సత్తయ్య,వనం చంద్రశేఖర్, సంగిశెట్టి సుదర్శన్, అయ్యాడపు నర్సిరెడ్డి, ఎండి అక్రమ్, గోదాసు శ్రీమన్నారాయణ, బత్తుల నవీన్, ఎ. పరమేశ కుమార్, కొండ శేఖర్, గోగు హరిబాబు, నక్క యాదయ్య, మల్లం మల్లేష్, ఎండి రిజ్వాన్, ఎండి జానీ, చింతల కృష్ణ, చల్ల సత్య ప్రకాష్, మధ్యపురి ఐలయ్య, మేడి శంకరయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 23:** గ్రామం తుమ్మలగూడెం గ్రామంలో శంకర్ గుట్ట దగ్గర జరుగుతున్న ఉపాధిహామీ పనుల నాణ్యత ను పరిశీలించి, ఉపాధి హామీ కూలీలకు సరైన వేతనం లభిస్తుందా అని అడిగితెలుసుకున్నారు. ఉపాధిహామీ కూలీలకు సరైన వేతనం లభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువ గా ఉండడం వలన ఉపాధిహామీ కూలీలు వడ దెబ్బకు గురి కాకుండా ఓఆర్ఎస్ పాకెట్లను పంచారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వాళ్ళు ఎండ నుండి ఉపశమానం పొందడానికి పల్చటి కాటన్ వస్త్రాలు ధరించి పనికి రావాలని అవగాహన కల్పించారు. కూలీలకు నీరు, ఇతర సరైన వసతులుకల్పిస్తున్నారా అని వివరాలు అడిగారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల మంజుల, మాజీ ఉప సర్పంచ్ సింగణబోయిన జంగయ్య, బోనగిరి సంజీవ, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో 100 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు









- **టెంపుల్ సిటీలో వేద పాఠశాల యాదగిరి కొండపై స్వామివారి నిత్య కళ్యాణ మండపం , దీక్షపరుల మండపం తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
- **ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు**
- **పుట్ట హనుమంత్ (సీనియర్ జర్నలిస్టు)**

**యాదగిరిగుట్ట , మే 23 వెలుతురు న్యూస్** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ దివ్య క్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సుమారు 100 కోట్ల నిధులతో జరుగునున్న పలు రకాల అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొండా సురేఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తదితర ప్రముఖులు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

వేద పాఠశాలతో పాటు టెంపుల్ సిటీ పరిధిలో రూ. 99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఈ సందర్భంగా శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , కొండా సురేఖ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎంపీలు వేం నరేందర్ రెడ్డి , చామల కిరణ్ కుమార్ రెడ్డి , బండ్రు శోభారాణి తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఉన్నతంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ వేద పాఠశాలలో సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్యను అందించనున్నారు. ఈ సముదాయంలో హోమాలు, యాగాలు నిర్వహించడానికి ప్రత్యేక శాలలతో పాటు ఒక గోశాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. వేద పాఠశాలకు భూమిపూజతో పాటు రూ. 43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం, కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ. 9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం, భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ. 1.41 కోట్లతో రక్షణ పైకప్పు (కానోపీ) నిర్మాణం, రథశాల వైపు వాయవ్య దిశలో ఉన్న మాడవీధులకు అనుసంధానంగా రూ. 1.35 కోట్ల అంచనా వ్యయంతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

**యాదగిరిగుట్ట ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి :** పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు తీసుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి కి మంత్రులకు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి లడ్డు ప్రసాదం అందించారు. ఆలయ ఈవో జె భవాని శంకర్ స్వామి వారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు బీర్ల శంకర్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు బెల్లి మల్లయ్య, పాలకూరి నర్సింహా మరణం పార్టీకి తీరని లోటు




- **సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 23:** గ్రామం కొమ్మయిగూడెం సిపిఎం సీనియర్ నాయకుడు బెల్లి మల్లయ్య, శోభనాద్రిపురం సిపిఎం సీనియర్ ఇప్పుడు పాలకూరి నరసింహ ఇద్దరు అనారోగ్యంతో మరణించగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి. జహంగీర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ బెల్లి మల్లయ్య పాలకూరి నరసింహ మరణం పార్టీ ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. గత కాలం నుండి గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసే ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచారని గ్రామ అభివృద్ధిని కోసం పాటుపడ్డారని అన్నారు. ఢిల్లీ మల్లయ్య మేజర్ రామన్నపేట గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా శాఖ కార్యదర్శిగా పనిచేసే అనేక ఆటుపోట్లు ఎదుర్కొని గ్రామంలో పార్టీని కాపాడాలని పాలకూరి నరసింహ కందాల రంగారెడ్డి సారథ్యంలో శోభనాద్రి పురం గ్రామంలో దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి కడదాకా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని అన్నారు. ఏకకాలంలో రెండు గ్రామాల్లో ఇద్దరు సిపిఎం నిబద్ధతగల కామ్రేడ్స్ ను కోల్పోవడం విచారకరమన్నారు. వారి ఆశయ స్ఫూర్తితో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహచారి, కందుల హనుమంతు కల్లూరి నాగేష్ నాయకులు నాగటి ఉపేందర్, ఎండి రషీద్, బొడిగే రజిత, నీల ఐలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు శానకొండ వెంకటేశ్వర్లు, గోగు లింగస్వామి, అంబటి సురేందర్ రెడ్డి, పొట్ల చేరు అచ్చాలు, శానగొండ రామచంద్రం ఎర్ర రవీందర్, పొట్లచెరువు నాగయ్య, ఎర్ర కాటమయ్య, కొమ్ము అంజయ్య, బీంపాక ప్రశాంత్, గుణగంటి మల్లేశం, ఎర్ర సాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ సుదర్శన యాగం

**వెలుతురు నారాయణఖేడ్ మే 23 : సంగారెడ్డి జిల్లా** : నారాయణఖేడ్ పట్టణంలోని మహతి జ్యోతిష్యాలయంలో లక్ష్మీ సుదర్శన యాగం శనివారం అరవ రోజు అత్యంత వైభవంగా కొనసాగింది. బ్రహ్మశ్రీ మలమంచి గురురాజు శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, సుదర్శన యాగ హోమం కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లోక కళ్యానార్థం నెల రోజుపాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని గురుపంతులు అన్నారు. కాగా రేపు ప్రముఖ వస్త్ర వ్యాపార దిగ్గజం నారాయణి షాపింగ్ మాల్ ప్రోప్రైటర్ అనంతం అండ్ బ్రదర్స్ పూజా కార్యక్రమంలో పాల్గొననున్నారని, కావున భక్తులు, పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని నరసింహ స్వామి కృపా కటాక్షాలు పొందాలని చెప్పారు.





# వెంకటాపూర్ చౌరస్తాలో రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయండి

**వెలుతురు నారాయణఖేడ్ మే 23 : సంగారెడ్డి జిల్లా** : నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ చౌరస్తా, జర్నలిస్ట్ కాలనీ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ ఆఫ్ ఏర్పాటు చేయాలని పలువురు జర్నలిస్టులు శనివారం ఆర్టీసీ ఎస్టీఐ నందు లాల్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగాపూర్,వెంకటాపూర్, హనుమంతరావుపేట గ్రామ ప్రజలకు ఈ రిక్వెస్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే వెంకటాపూర్ చౌరస్తా వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాఫ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జర్నలిస్టులో పుండరీకం, శ్రీనివాస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు ప్రజలకు చేరాలి



- **వైద్య వ్యవస్థలో నిర్లక్ష్యానికి తావులేదు...**
- **కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్...**

**జహీరాబాద్ వెలుతురు, మే 23 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలను మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారని మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళిక కొనసాగుతోందని ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ముఖ్యమైన సేవల మెరుగుదల ఆసుపత్రులలో మౌలిక వసతులు, మందుల లభ్యత మరియు వైద్య సేవలను అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లాలని కోహిర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఆదేశించారు. మెడికల్ డేటా అనుగుణంగా ప్రత్యేకంగా రోగుల వివరాలు మెడికల్ డేటా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఆరోగ్య వారోత్సవాలు ఈ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య అధికారులు హెల్త్ వీక్స్ ఈట్ రైట్ వాక్ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని పరిశుభ్రత డ్రైవ్ ఆసుపత్రిలో మరియు ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుధ్యం, పరిశుభ్రత ఉండేలా ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగే విదంగా వైద్య అధికారులు చొరవ తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎటువంటి సమస్యలు రాకుండ వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.హన్నాన్ జావీద్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది,మాజీ ఎంపీపీ ఎండీ షోకత్ అలీ, కోహిర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. శంషార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





- **ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
- **యాదగిరిగుట్టలో ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు**
- **మహిళలకు భారీ ఎత్తున చీరల పంపిణీ, యాదగిరిగుట్ట దేవస్థానంలో యజ్ఞ యాగాదులకు 60 క్వింటాళ్ల సమిధలు అందజేత.**

**యాదగిరిగుట్ట , మే 23 వెలుతురు న్యూస్:** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత అని ఎంతో మందికి ఆయన స్ఫూర్తి దాయకమైన నేత అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 61వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త , ఎన్నారై గౌలికార్ నర్సింగ్ రాజ్, టిటిడి లోకల్ అడ్వైజరీ బోర్డు మాజీ సభ్యులు వడ్లోజు వెంకటేష్, యాదగిరిగుట్ట మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గౌలికార్ అరుణ రాజేష్ తదితరుల ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ , ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం కోసం తన పదవిని తృణప్రాయంగా త్యాగం చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గొప్ప నాయకులు అని అన్నారు. ఆయనను నేడు అనేకమంది యువ నాయకులు ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద కోమటిరెడ్డి వెంకటరెడ్డి భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కీర్తిస్తూ వెలువడిన పాటలపై ఆయన అభిమానులు నృత్యాలు చేస్తూ ఆయన పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన స్థానికులు అభిమానులు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నారై గౌలికర్ నర్సింగ్ రాజ్, టిటిడి లోకల్ అడ్వైజర్ బోర్డు మాజీ సభ్యులు వడ్లోజు వెంకటేష్, యాదగిరిగుట్ట మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గౌలికార్ అరుణ రాజేష్‌లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానంలో యజ్ఞ యాగాదులు హోమాలు, శ్రీ సుదర్శన నరసింహ హోమం తదితర పూజల కోసం సుమారు 60 క్వింటాళ్ల మోదుగు, మర్రి, రాగి , జువి , మేడి , మామిడి , సంద్ర తదితర రకాల సమిధలను అందజేశారు. అదేవిధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 61వ పుట్టినరోజు సందర్భంగా 61 కిలోల భారీ కేకును వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటుచేసిన వేదికపై ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం సుమారు వెయ్యి మంది మహిళలకు ఉచితంగా పెద్ద ఎత్తున చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిటిడి లోకల్ అడ్వైజర్ బోర్డు మాజీ మెంబర్ వడ్లోజు వెంకటేష్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గొప్ప ప్రజా నాయకుడు అని అన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా మహిళలకు చీరల పంపిణీతో పాటు 60 క్వింటాళ్ల సమిధులను యాదగిరిగుట్ట దేవస్థానంలో యజ్ఞ యాగాలు హోమానికి అందజేశామని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజును ఘనంగా నిర్వహించుకోవడం తమ అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీర్ల శంకర్, నీలం పద్మ వెంకటస్వామి, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, నేతలు చీర శ్రీశైలం, బూడిద మధు , బిట్టు సరోజ హరీష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆఫీస్ సభార్డినేట్లను పాఠశాలలో నియమించాలని జెడ్పి సీఈఓ కి తపస్ వినతి పత్రం



**మెదక్ వెలుతురు మే 23:** మండల పరిషత్తు మరియు జిల్లా పరిషత్తు పాఠశాలల లో పని చేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ల ను వారు ట్రాన్స్ఫర్ లలో ఇచ్చిన ఆప్షన్ పరిగణలోకి తీసుకుని, పాఠశాలల్లోనే సీనియారిటీ ప్రకారం కేటాయించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా జెడ్పీ ఆఫీసులో కలిసి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఆఫీస్ సబార్డినెటర్ల పోస్టులు మంజూరు చేయాలని, మంజూరు ఉన్న పాఠశాలలో చాలా వరకు ఖాళీలు ఉన్నాయని,వాటిని త్వరగా భర్తీ చేయాలని జడ్పి సీఈవో గారికి కోరారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్దు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు గడీల మాధవరెడ్డి,తిరునగరి నర్సింలు, ర్యావ శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు మంద సుభాష్,సిహెచ్ నర్సింలు,మెదక్ మండల అధ్యక్షులు మెరుగు నరేందర్, సోషల్ మీడియా ఇంచార్జి మాకం రాజు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు





- **రోడ్లు, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ అంశాలపై సుదీర్ఘ చర్చ...**

**జహీరాబాద్ వెలుతురు, మే 23 :** నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు శనివారం జిల్లా కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, పటాన్చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రధానంగా రహదారుల దుస్థితిపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జహీరాబాద్ నుండి బోనస్పూర్ వయా శేఖపూర్, జహీరాబాద్ నుండి గౌసాబాద్ వయా మొగుడంపల్లి, జహీరాబాద్ నుండి ఎల్గోయ్ వయా అల్గోల్, దిగ్వాల్ నుండి ఝరాసంఘం వయా ఈదులపల్లి, మెదపల్లి మార్గాల్లో రహదారులు పూర్తిగా గుంతలమయంగా మారాయని తెలిపారు. ప్రజలు నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో పాటు తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే మంజూరైన ఆర్ & బి, పంచాయతీ రాజ్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించి, అవసరమైన నిధులను విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే ఝరాసంఘం మండల కేంద్రంలో ఎలక్ట్రిక్ పోల్స్ షిఫ్టింగ్ పనులు చేపట్టి రహదారి విస్తరణను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల విషయంలోనూ ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. నిజమైన నిరుపేదలను, ఇల్లు లేని అర్హులైన కుటుంబాలను నిష్పక్షపాతంగా గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. జహీరాబాద్ పట్టణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడంపై కూడా ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కాంప్లెక్స్‌ను వెంటనే ప్రారంభించి, వ్యాపారస్తులకు కేటాయించిన షాపులను అందజేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య అధికమైందని ఎమ్మెల్యే మాణిక్ రావు గారు తెలిపారు. ప్రతి గ్రామానికి రెండు కొత్త బోర్లు, జహీరాబాద్ మరియు కొహిర్ మున్సిపాలిటీల ప్రతి వార్డుకు ఒక బోరు మంజూరు చేసి ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కల్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూల్స్ కి విరుద్ధంగా మద్యం అమ్మకాలు

వెలుతురు నారాయణఖేడ్ మే 23 : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో వైన్ షాపుల నిర్వాహకులు నిబంధనలను బేఖాతరు చేస్తూ బెల్ట్ షాపులకు భారీగా మద్యం తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి మాత్రమే మద్యం విక్రయించాలనే నిబంధన ఉన్నప్పటికీ, 14 ఏళ్ల బాలలకు కూడా యథేచ్ఛగా మద్యం విక్రయిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో బహిరంగంగానే మద్యం




అమ్మకాలు సాగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో అధికారులు వైన్ షాపు యజమానులకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నారాయణఖేడ్ పట్టణంలోని వైన్ షాపులు, బెల్ట్ షాపులపై ప్రత్యేక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# లద్దాఖ్‌లో ఆర్మీ చీతా హెలికాప్టర్ ప్రమాదం..




- ముగ్గురు అధికారులు సురక్షితం
- లద్దాఖ్ లేహ్ పర్వత ప్రాంతాల్లో ఆర్మీ హెలికాప్టర్ కుప్పకూలిన ఘటన
- చీతా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురు అధికారులు సురక్షితం
- సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనా
- లెఫ్టినెంట్ కర్నల్, ఇద్దరు మేజర్లు ప్రయాణించిన హెలికాప్టర్ ప్రమాదం
- మే 20న ఘటన జరిగినా తాజాగా వెలుగులోకి వచ్చిన విషయం
- ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించిన భారత సైన్యం
- ప్రమాదానంతరం తీసిన సెల్ఫీ సోషల్ మీడియాలో వైరల్
- చీతా, చేతక్ హెలికాప్టర్ల భద్రతపై మళ్లీ చర్చ
- పాత హెలికాప్టర్లను భర్తీ చేసే ప్రణాళికలో కేంద్రం
- కొత్త సాంకేతిక హెలికాప్టర్లపై దృష్టి సారిస్తున్న ప్రభుత్వం

**లద్దాఖ్ వెలుతురు మే 23:**
లద్దాఖ్‌లోని లేహ్ పర్వత ప్రాంతాల్లో భారత ఆర్మీకి చెందిన చీతా హెలికాప్టర్ కుప్పకూలిన ఘటన కలకలం రేపింది. ఈ హెలికాప్టర్‌లో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి, ఇద్దరు మేజర్లు ప్రయాణిస్తున్న సమయంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ముగ్గురు అధికారులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు సమాచారం. ఈ ప్రమాదం మే 20న జరిగినప్పటికీ, విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. హెలికాప్టర్ అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోయి కుప్పకూలినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గల ఖచ్చిత కారణాలను తెలుసుకునేందుకు సైన్యం దర్యాప్తు ప్రారంభించింది. ప్రమాదం తర్వాత ఒక ఆసక్తికర ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఘటన అనంతరం మిగిలిన సురక్షిత సభ్యులతో కలిసి మేజర్ జనరల్ సచిన్ మెహతా తీసుకున్న సెల్ఫీ నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. ప్రమాదం జరిగినప్పటికీ వారు సురక్షితంగా బయటపడటం పెద్ద ఊరటనిచ్చింది. భారత సైన్యం, వాయుసేనలో దశాబ్దాలుగా చీతా, చేతక్ వంటి హెలికాప్టర్లను వినియోగిస్తున్నారు. కానీ వీటి పాత టెక్నాలజీ, ఆధునిక భద్రతా వ్యవస్థల లోపం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భద్రతా ఆందోళనలు మరింత పెరిగాయి. ఇటీవల కాలంలో ఈ తరహా పాత హెలికాప్టర్లను ఆధునిక సాంకేతికతతో కూడిన కొత్త వాహనాలతో భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఆర్మీ కార్యకలాపాల్లో భద్రతను పెంచడం, ప్రమాదాల సంఖ్యను తగ్గించడం ఈ మార్పుల ప్రధాన లక్ష్యంగా ఉంది. అధిక ఎత్తైన ప్రాంతాల్లో ఆపరేషన్లకు అనుకూలమైన కొత్త తరహా హెలికాప్టర్లను ప్రవేశపెట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

# పెద్ది' సినిమాకి పర్సంటేజ్ కావాల్సిందే




- తెలంగాణలో సినిమాలు పర్సంటేజ్ విధానంలోనే విడుదల చేయాలన్న ఎగ్జిబిటర్ల డిమాండ్
- హైదరాబాద్‌లో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో కీలక సమావేశం
- రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాకు కూడా పర్సంటేజ్ తప్పనిసరి అన్న ఎగ్జిబిటర్లు
- రెంటల్ విధానం వల్ల థియేటర్ యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు ఆరోపణ
- నిర్మాతలకు అనేక మార్గాల్లో ఆదాయం వస్తోందని ఎగ్జిబిటర్ల వాదన
- దేశవ్యాప్తంగా పర్సంటేజ్ విధానం అమల్లో ఉందని వెల్లడి
- రెండు నెలల్లో సమస్య పరిష్కరిస్తామన్న హామీలు అమలు కాలేదని ఎగ్జిబిటర్ల అసంతృప్తి
- థియేటర్ల ఆదాయ ఆధారంగా గ్రేడింగ్ విధానం అమలు చేయాలని ప్రతిపాదన
- టికెట్ రేట్ల పెంపును తెలంగాణలో అనుమతించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- 'పెద్ది' విడుదల, టికెట్ రేట్లపై నైజాంలో కొనసాగుతున్న సందిగ్ధత

**హైదరాబాద్ వెలుతురు మే 23:**
తెలంగాణలో సినిమా థియేటర్ నిర్వహణలో కొనసాగుతున్న రెంటల్ విధానానికి ఇక ముగింపు పలికి, పర్సంటేజ్ విధానం తప్పనిసరి చేయాలనే దిశగా ఎగ్జిబిటర్లు స్పష్టమైన వైఖరి తీసుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో జరిగిన ఎగ్జిబిటర్ల సమావేశంలో ఈ కీలక నిర్ణయం వెలువడింది. రామ్‌చరణ్ కథానాయకుడిగా, బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల నేపథ్యంలో ఈ అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఎగ్జిబిటర్లు ఇకపై తెలంగాణలో విడుదలయ్యే ప్రతి సినిమాకు పర్సంటేజ్ విధానం తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ మేరకు ఇప్పటికే తెలుగు ఫిలిం ఛాంబర్ కమిటీతో పలు దఫాలు చర్చలు జరిగినప్పటికీ, స్పష్టమైన పరిష్కారం రాలేదని వారు ఆరోపించారు. గతంలో 'హరి హర వీర మల్లు' విడుదల సమయంలో ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని వారు విమర్శించారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ శ్రీధర్ మాట్లాడుతూ, గతంలో పలు దఫాలు చర్చలు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం దిశగా ఎలాంటి పురోగతి కనిపించలేదని తెలిపారు. నిర్మాతల వైపు నుంచి ఆలస్యం జరుగుతోందని, మొదట మూడు వారాల్లో పరిష్కారం చేస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ వాయిదా వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం థియేటర్ యజమానులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్నారని, సుమారు 120 మంది థియేటర్ ఓనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎగ్జిబిటర్లు తెలిపారు. గతంలో థియేటర్లకు మంచి ఆదాయం ఉండేదని, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాతలకు అనేక మార్గాల్లో ఆదాయం వస్తోందని, కానీ ఎగ్జిబిటర్లకు మాత్రం పరిమిత ఆదాయం మాత్రమే ఉందని వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో రెంటల్ విధానానికి బదులుగా పర్సంటేజ్ విధానం అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. థియేటర్ నిర్వహణలో సౌండ్ సిస్టమ్, ఏసీ వంటి అంశాల ఆధారంగా కాకుండా, కలెక్షన్ల ఆధారంగా గ్రేడింగ్ విధానం అమలు చేయాలని ప్రతిపాదించారు. ఈ విధానానికి మాత్రమే తాము సిద్ధమని స్పష్టం చేశారు. 'పెద్ది' సినిమా విషయంలో ప్రత్యేకంగా టికెట్ రేట్ల పెంపును తెలంగాణలో అనుమతించవద్దని ఎగ్జిబిటర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రేట్ల పెంపు ఉండవచ్చని, తెలంగాణలో మాత్రం సాధారణ రేట్లే ఉండాలని వారు కోరారు. ఈ వివాదం పరిష్కారం కాకపోతే భవిష్యత్‌లో పెద్ద సినిమాల విడుదలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం 'పెద్ది' విడుదలపై నైజాంలో అనిశ్చితి కొనసాగుతోంది.

# విప్ పదవికి రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా


- రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ శాసనసభ విప్ పదవికి రాజీనామా
- వ్యక్తిగత కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే ప్రకటన
- సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజీనామా పత్రం అందజేత
- తనపై వచ్చిన ఆరోపణలు, వివాదాలపై పవన్‌కు వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే
- రాజీనామా నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది
- ఇదే సమయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పవన్ కల్యాణ్‌ను కలుసుకున్నారు
- ఎమ్మెల్యే పనితీరుపై పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించినట్లు సమాచారం
- పార్టీకి వచ్చిన ఫిర్యాదులపై ఎమ్మెల్యేను వివరణ కోరిన డిప్యూటీ సీఎం
- నాలుగు వారాల్లో సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యేకు సూచన



**రైల్వేకోడూరు వెలుతురు మే 23:**
రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ శాసనసభ విప్ పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలుసుకుని తన రాజీనామా పత్రాన్ని అధికారికంగా అందజేశారు. అదే సమయంలో తనపై ఇటీవల వచ్చిన ఆరోపణలు, రాజకీయంగా నెలకొన్న వివాదాలపై కూడా ఆయన పవన్ కల్యాణ్‌కు వివరణ ఇచ్చినట్లు సమాచారం. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. విప్ పదవికి అరవ శ్రీధర్ రాజీనామా చేయడం వెనుక ఉన్న కారణాలపై అధికారికంగా పూర్తి వివరాలు బయటకు రాకపోయినా, వ్యక్తిగత కారణాలే ప్రధానంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఇటీవల కాలంలో తనపై వచ్చిన ఆరోపణలు, పార్టీ అంతర్గతంగా నెలకొన్న కొన్ని అసంతృప్తులు కూడా ఈ నిర్ణయానికి కారణమయ్యాయనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌తో జరిగిన భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. సచివాలయంలో జరిగిన ఈ భేటీలో అరవ శ్రీధర్ తన రాజీనామా నిర్ణయాన్ని వివరించారు. తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి స్పష్టత ఇవ్వడానికి ప్రయత్నించినట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహారాల్లో తన పాత్ర, నియోజకవర్గ అభివృద్ధి పనులపై కూడా ఆయన పవన్ కల్యాణ్‌కు వివరణ ఇచ్చినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం కూడా ఈ విషయాలను విన్నారని, తదుపరి చర్యలపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలుసుకోవడం రాజకీయంగా మరింత ఆసక్తిని రేపుతోంది. ఎమ్మెల్యే బాలరాజు పనితీరుపై పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించినట్లు తెలుస్తోంది. పార్టీకి అందిన పలు ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో ఆయనను వివరణ కోరినట్లు సమాచారం. ఈ భేటీలో నియోజకవర్గ అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, పనుల పురోగతి వంటి అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పోలవరం నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం రూ.147 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు సమాచారం. అయితే ఈ పనుల అమలులో జాప్యం జరుగుతోందన్న ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చిన నేపథ్యంలో పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా సమీక్షించినట్లు తెలుస్తోంది. ఈ పనులు ఎందుకు ఆలస్యమవుతున్నాయనే విషయంపై ఎమ్మెల్యేను ప్రశ్నించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగంగా పూర్తి చేస్తానని పవన్ కల్యాణ్‌కు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిప్యూటీ సీఎం సూచించినట్లు సమాచారం. ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగం కావాలని, పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు ఉండకూడదని ఆయన స్పష్టం చేసినట్లు వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు అరవ శ్రీధర్ రాజీనామా అంశం రాజకీయంగా పలు అనుమానాలకు దారి తీస్తోంది. విప్ పదవి ఒక ముఖ్యమైన బాధ్యత కావడంతో, ఈ రాజీనామా పార్టీ అంతర్గత సమీకరణాల్లో మార్పులకు సంకేతమా అనే చర్చ జరుగుతోంది. ఆయన వ్యక్తిగత కారణాలు చెప్పినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లు కూడా కారణమై ఉండవచ్చని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనుల్లో వేగం, నిధుల వినియోగంలో పారదర్శకత, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమీక్షలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలను పిలిచి వివరణ కోరడం, పనితీరును సమీక్షించడం జరుగుతోంది. పోలవరం ఎమ్మెల్యేతో జరిగిన చర్చలో కూడా అదే విధంగా అభివృద్ధి పనుల పురోగతిపై ఫోకస్ చేసినట్లు సమాచారం. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలు, రోడ్లు, నీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీలు సమయానికి నెరవేర్చాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేసినట్లు వర్గాలు చెబుతున్నాయి. ఇక రైల్వేకోడూరు ఎమ్మెల్యే రాజీనామా అంశం తర్వాత పార్టీ భవిష్యత్ వ్యూహంపై కూడా చర్చ జరుగుతోంది. విప్ పదవికి కొత్త నియామకం ఎవరు అవుతారు, పార్టీ అంతర్గతంగా ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయి అనే అంశాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పార్టీ నాయకత్వం త్వరలోనే ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, ఒకవైపు అరవ శ్రీధర్ రాజీనామా, మరోవైపు ఎమ్మెల్యేల పనితీరుపై పవన్ కల్యాణ్ సమీక్షలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీస్తున్నాయి. ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న పార్టీగా ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం చర్యలు తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో మరింత రాజకీయ ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది.

# రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశానికి న్యాయం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

- "సంవిధాన్ బచావో" నినాదం దేశ భవిష్యత్తుకు కీలకమన్న జగ్గారెడ్డి
- భారత రాజ్యాంగం ప్రజలకు కవచకుండలాలాంటిదని వ్యాఖ్య
- బ్యాంకుల జాతీయకరణతో పేదలకు సేవలు అందించిందని కాంగ్రెస్‌పై ప్రశంసలు
- ఐటీ రంగానికి బీజం వేసింది రాజీవ్ గాంధీనేనని స్పష్టం
- 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్‌కేనని వ్యాఖ్య
- ఉపాధి హామీ పథకంతో పేదలకు అండగా నిలిచిందన్న జగ్గారెడ్డి
- బీజేపీ అభివృద్ధికంటే మత రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శ
- ఓట్ల చోరీ ద్వారా బీజేపీ అధికారంలోకి వస్తోందని ఆరోపణ
- దేశ అప్పు మోదీ హయాంలో భారీగా పెరిగిందని వ్యాఖ్యలు
- ప్రత్యేక హోదా, పోలవరం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్న జగ్గారెడ్డి



**హైదరాబాద్ వెలుతురు మే 23:**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధాన మంత్రి కావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆకాంక్షించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాహుల్ గాంధీ చేపట్టిన "సంవిధాన్ బచావో" నినాదం దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని మహాభారతంలో కర్ణుడి కవచకుండలాలతో పోల్చిన జగ్గారెడ్డి, దేశ ప్రజలకు రాజ్యాంగం రక్షణ కవచంలాంటిదని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, స్వేచ్ఛలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.
దేశంలో బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని గుర్తుచేశారు. ప్రతి పేద కుటుంబానికి భూమి, ఇల్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు కృషి చేశాయని పేర్కొన్నారు. అలాగే సమాచార సాంకేతిక రంగానికి బీజం వేసింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని అన్నారు. యువత రాజకీయాల్లో భాగస్వామ్యం కావడానికి కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు.
ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు ఉపాధి కల్పించిన ప్రభుత్వం సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని జగ్గారెడ్డి చెప్పారు. గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి ఆ పథకం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. బీజేపీపై తీవ్ర విమర్శలు చేసిన జగ్గారెడ్డి, ఆ పార్టీ అభివృద్ధికంటే మత రాజకీయాలపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని ఆరోపించారు. దేశ ప్రజలకు కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి, మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా పోల్చి వివరించాలని కార్యకర్తలకు సూచించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు పెరిగాయని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ఓట్ల చోరీ ద్వారా బీజేపీ అధికారంలోకి వస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాహుల్ గాంధీ దేశ ప్రజలను చైతన్యపరిచే పనిలో ఉన్నారని చెప్పారు.
బీజేపీ మతపరమైన రాజకీయాలు, దొంగ ఓట్ల ఆధారంగా గెలుస్తోందని ఆరోపించిన జగ్గారెడ్డి, రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను క్రమంగా బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దేశ అప్పు 54 లక్షల కోట్లుగా ఉండగా, ప్రస్తుతం అది 147 లక్షల కోట్లకు చేరిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం అధికార రాజకీయాల కోసం కాకుండా దేశ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందని జగ్గారెడ్డి అన్నారు. పేదల కోసం ఉపాధి హామీ వంటి పథకాలను కాంగ్రెస్ తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ అంశాలపై కూడా స్పందించిన ఆయన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలంటే కాంగ్రెస్‌కు మద్దతు అవసరమని అన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిందేనని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# భానుడి భగభగలు.. 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు




- **రాష్ట్రంలోని 15 జిల్లాల్లో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**
- **కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 46.3 డిగ్రీలు నమోదు**
- **రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు**
- **అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచనలు**

హైదరాబాద్ వెలుతురు మే )23:
తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. భానుడి ప్రతాపంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అనేక జిల్లాలు అగ్నిగోళంలా మారాయి. సాధారణ జీవనం కష్టతరంగా మారే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాలుల ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తెలంగాణలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 46.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం నుంచే ఎండ తీవ్రత పెరగడంతో మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వడగాలుల ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వ్యవసాయ పనులు, రోజువారీ కూలీ పనులు కూడా మధ్యాహ్నం సమయంలో నిలిచిపోతున్నాయి. పాఠశాలలు, కార్యాలయాల్లోనూ వేడి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యుత్ వినియోగం కూడా భారీగా పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎండలు తీవ్ర రూపం దాల్చాయి. కృష్ణా జిల్లా కానుమోలు ప్రాంతంలో అత్యధికంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 13 జిల్లాల్లోని 95 మండలాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. శనివారం రోజు కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. వడగాలుల కారణంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. తగినంత నీరు తీసుకోవడం, ఓఆర్ఎస్ ద్రావణాలు వినియోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. ప్రజలు నేరుగా ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు కూడా సూచిస్తున్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని చెబుతున్నారు. తల తిరగడం, అధిక చెమటలు, అలసట, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై రద్దీ మధ్యాహ్నం వేళ గణనీయంగా తగ్గింది. వ్యాపార సంస్థలు, చిన్న దుకాణాలు కూడా కొంతసేపు మూసివేస్తున్న పరిస్థితి ఉంది. నిర్మాణ రంగ కార్మికులు, రిక్షా, ఆటో డ్రైవర్లు, రోడ్డు పనుల్లో ఉన్న కార్మికులు అత్యధికంగా ప్రభావితమవుతున్నారు.

విద్యుత్ శాఖ అధికారులు కూడా లోడ్ పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నారు. ఎయిర్ కండీషనర్లు, ఫ్యాన్ల వినియోగం భారీగా పెరగడంతో విద్యుత్ డిమాండ్ గరిష్ఠ స్థాయికి చేరిందని తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వోల్టేజ్ సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న మండలాలు, గ్రామాలను గుర్తించి అక్కడ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. మజ్జిగ కేంద్రాలు, నీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. వాతావరణ నిపుణుల ప్రకారం వచ్చే కొన్ని రోజులు కూడా ఇదే తరహా ఎండలు కొనసాగే అవకాశం ఉంది. వాయువ్య గాలుల ప్రభావం తగ్గడం, వాతావరణంలో తేమ శాతం తగ్గడం కారణంగా ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని చెబుతున్నారు. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు పునరుద్ఘాటిస్తున్నారు. వడగాలుల ప్రభావం తగ్గే వరకు జాగ్రత్తలు తప్పనిసరి అని స్పష్టం చేస్తున్నారు.

# మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలి



- **ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు**
- **మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటును సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తాం**
- **మహిళా వారోత్సవాల నిర్వహణపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క సమీక్ష**

**హైదరాబాద్, వెలుతురు మే 23:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత, విద్యా పురోగతి, మహిళల జీవనోపాధి బలోపేతం వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా చేసుకుని ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళా వారోత్సవాల నిర్వహణ, కార్యక్రమాల షెడ్యూల్, ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, శాఖ డైరెక్టర్ శృతి ఓజా తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా, సామాజికంగా మరింత శక్తివంతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ విద్యుత్ ప్లాంటును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మహిళా సంఘాల ఆర్థిక శక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజుకు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించినట్లు అధికారులు వివరించారు. ఈ నెల 25న, నిర్మాణం పూర్తి చేసుకున్న 100 గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభించనున్నారు. అదే రోజు రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా 82 అంగన్‌వాడీ కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. జిల్లా స్థాయిలో లోన్ మేళాలు నిర్వహించనున్నారు. 26వ తేదీన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న 553 ఆర్టీసీ బస్సులను ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. హైదరాబాద్‌లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ను ప్రారంభించనున్నారు. "బాల్య వివాహం బతుకు ఆగం" పేరుతో బాల్య వివాహాల నిరోధానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. సామాజిక చైతన్య కార్యక్రమాలు, సోషల్ మొబిలైజేషన్ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. 27వ జిల్లా కేంద్రాల్లో మహిళా భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు, POSH చట్టంపై అవగాహన సదస్సులు, లోకల్ కమిటీలు (LCలు), ఇంటర్నల్ కమిటీలు (ICలు) కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 28వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం లేదని అధికారులు తెలిపారు. 29వ తేదీన మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక ఇన్క్యుబేటర్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మానవ అక్రమ రవాణా నిరోధక విధానాన్ని ఆవిష్కరించనున్నారు. జిల్లా స్థాయిలో మహిళా సంఘాల జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు, మండల సమాఖ్యల్లో ప్రత్యేక సాధారణ సమావేశాలు నిర్వహించనున్నారు. 30వ తేదీన "అమ్మ మాట అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫార్మ్‌ల పంపిణీ, మహిళల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు ఉద్దేశించిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమ విజయోత్సవాలు నిర్వహించనున్నారు. మహిళా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో కొత్త ఆత్మ విశ్వాసాన్ని నింపేలా, మహిళా సాధికారతకు కొత్త దిశా నిర్దేశం చేసేలా నిర్వహించాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

# పీసీసీ మార్పుపై తుది నిర్ణయం అధిష్టానానిదే



- **పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వ్యాఖ్య**
- **అధిష్టానం తనను సరైన వ్యక్తిగా ఎంపిక చేసిందని కామెంట్**
- **ఏఐసీసీ దృష్టిలో తాను బెస్ట్ పీసీసీ చీఫ్ అని వెల్లడి**
- **కేసీ వేణుగోపాల్ నుంచి అభినందనలు వచ్చాయని వ్యాఖ్య**
- **సీఎం కలిసి పని చేయడంపై కొందరికి ఇబ్బంది ఉంది**
- **తనపై వచ్చిన కథనాలను పట్టించుకోనని స్పష్టీకరణ**
- **చిన్న విషయాలపై సమయం వృథా చేయను**
- **మీడియాకు అభిప్రాయ స్వేచ్ఛ ఉంది**
- **తన పనితీరు అంచనా వేయాల్సింది సీఎం, కార్యకర్తలే**

హైదరాబాద్ వెలుతురు మే 23:
తనపై వస్తున్న ఆరోపణలపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. సరైన సమయంలో అందరికీ సమాధానం తెలుస్తుందని ఆయన అన్నారు. పీసీసీ మార్పు విషయంలో తుది నిర్ణయం అధిష్టానానిదేనని స్పష్టం చేశారు. అధిష్టానం తనను సరైన వ్యక్తిగా భావించి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చిందని తెలిపారు. ఏఐసీసీ దృష్టిలో తాను బెస్ట్ పీసీసీ చీఫ్‌గా ఉన్నానని పేర్కొన్నారు. ఏఐసీసీ నాయకుడు కేసీ వేణుగోపాల్ తనను అనేకసార్లు అభినందించారని చెప్పారు. తాను, సీఎం కలిసి పని చేయడం కొందరికి మింగుడుపడడం లేదని వ్యాఖ్యానించారు. తనపై వస్తున్న కథనాలను తాను పట్టించుకోనని, చిన్నాచితక విషయాలపై సమయం వృథా చేయనని అన్నారు. మీడియాకు అభిప్రాయాలు వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని పేర్కొన్నారు. గాంధీ భవన్ ట్రస్ట్ వాళ్లదేనని, తనపై ఒక ఛానెల్ ప్రచారం చేస్తే అది ప్రామాణికం కాదని అన్నారు. తన పనితీరును బేరీజు వేయాల్సింది ముఖ్యమంత్రి, పార్టీ కార్యకర్తలేనని చెప్పారు. పత్రికా స్వేచ్ఛను తాను పూర్తిగా అర్థం చేసుకున్న వ్యక్తినని ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేస్తాం




- **పర్యాటక రంగ అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం**
- **ప్రతిపాదనలతో రండి.. ప్రాజెక్టులను కలిసి పూర్తి చేద్దాం**
- **ఎటువంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేస్తాం**
- **పర్యాటక రంగంలో కొత్త ఆవిష్కరణలకు, సృజనాత్మకతకు పెద్దపీట**
- **పర్యాటక సదస్సులో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, వెలుతురు మే 23:**
పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజన్‌గా మారుస్తామని, తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (NITHM) ప్రాంగణంలో శనివారం "డెస్టినేషన్ తెలంగాణ - రోడ్ అహెడ్" పేరిట నిర్వహించిన ప్రతిష్టాత్మక పర్యాటక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పర్యాటక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ సదస్సును నిర్వహించారు.

రాష్ట్రంలోని పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని, ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేస్తామని అన్నారు. తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం కొత్త పర్యాటక పాలసీని తీసుకువచ్చామని తెలిపారు.

పర్యాటక రంగంపై పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు, యాజమాన్యాలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతిపాదనలతో పాటు డీపీఆర్ (DPR)లను సమర్పిస్తే, ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో భాగంగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుందని, నూతన పర్యాటక విధానంలో భాగంగా అన్ని రకాల ప్రోత్సాహకాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. నిరర్థకంగా ఉన్న ఆస్తులను పర్యాటక అవసరాల కోసం దీర్ఘకాలిక లీజు పద్ధతిలో కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీని ద్వారా పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు. పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణలో ఆసక్తి గలవారు కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రతిపాదనలతో రావాలని కోరారు. ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' (EOI) ప్రకటనలు జారీ చేయనుందని, దీని ద్వారా ఎంపికైన సంస్థలకు డిజైన్లు, ప్రాజెక్ట్ అంచనాల వ్యయాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. కొన్ని పర్యాటక ప్రాంతాల్లో కనీస అవసరాలైన తాగునీరు, రెస్ట్ రూమ్స్ (టాయిలెట్స్), వసతి గృహాలు, రెస్టారెంట్లు కూడా లేవని, వీటిని అధిగమించేందుకు మౌలిక వసతులు, మొబైల్ గ్లాస్ హౌస్‌లు, కాన్వాస్ టెంట్లు వంటి ఆధునిక వసతుల ఏర్పాటుకు ప్రైవేట్ వ్యక్తులు ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారు

పర్యాటక రంగం కేవలం వినోదం మాత్రమే కాదని, ఇది రాష్ట్ర, దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే కీలకమైన రంగమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన చిన్న దేశాలు పర్యాటకంపైనే ప్రధానంగా ఆధారపడి ఉన్నాయని ఉదాహరించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం, ప్రమోట్ చేయడం, అభివృద్ధి చేయడం మనందరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యాటక రంగం వృద్ధి చెందితేనే అనుబంధ పరిశ్రమలు లాభపడతాయని, యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దేశ, విదేశీ పర్యాటకలను ఆకర్షించేలా రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే భువనగిరి కోటలో రోప్‌వే వంటి పర్యాటక ఆకర్షణలపై దృష్టి సారించామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రజింత్ నాయక్, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, పురావస్తు శాఖ డైరెక్టర్ ప్రొ. అర్జున రావు, రామోజీ ఫిల్మ్‌సిటీ వైస్ ప్రెసిడెంట్ ఏ. విశ్వంభర రావు, ఎక్స్‌పీరియం పార్క్ చైర్మన్ రామదుగు రామ్ దేవ్ రావు, ప్రగతి రిసార్ట్స్ చైర్మన్ జీబీకే రావు, వేద కుమార్, అలంకృత రిసార్ట్స్ ఎండీ ఆదిత్య దీన్ దయాల్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన సరైన పోషకాలు ఇవే..!



మగువలు ప్రతి వయసులోనూ తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇంటి బాధ్యతల్లో పడి సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే మహిళలు.. ఈ పోషకాలను తమ మెనూలో చేర్చుకోవడం ద్వారా నిత్యం ఉత్సాహంగా ఉండవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కుటుంబం అంతటి ఆరోగ్యాన్ని చూసుకునే మహిళలు, తమ పోషణ విషయంలో మాత్రం తరచుగా అశ్రద్ధ చూపుతుంటారు. వయసుతో పాటు వచ్చే శారీరక మార్పులు, హార్మోన్ల అసమతుల్యతను తట్టుకోవాలంటే సరైన ఆహారం తీసుకోవడం అనివార్యం. మహిళా లోకం తమ డైట్‌లో తప్పనిసరిగా చేర్చుకోవాల్సిన ముఖ్యమైన పోషకాలు ఇవే..

**1. ప్రోటీన్.. కండరాల పటుత్వానికి..**

కండరాల నిర్మాణానికి, శరీరానికి అవసరమైన శక్తిని అందించడానికి ప్రోటీన్ ఎంతో అవసరం.

వనరులు..

పప్పుధాన్యాలు, గుడ్లు, జున్ను (పన్నీర్), సోయా, చికెన్.

ప్రయోజనం..

ఇది శరీర దృఢత్వాన్ని పెంచుతుంది మరియు త్వరగా అలసిపోకుండా కాపాడుతుంది.

**2. ఐరన్ రక్తహీనతకు చెక్..!**

భారతీయ మహిళల్లో రక్తహీనత (Anemia) అనేది ప్రధాన సమస్య. శరీరంలో రక్తం పెరగడానికి, ఆక్సిజన్ సరఫరా సక్రమంగా జరగడానికి ఐరన్ కీలకం.



వనరులు:

పాలకూర వంటి ఆకుకూరలు, బీన్స్, రాజ్మా, ఖర్జూరం మరియు ఎర్ర మాంసం.

ప్రయోజనం:

నీరసం, తల తిరగడం వంటి సమస్యలను నివారించి రోజంతా చురుగ్గా ఉంచుతుంది.

**3. కాల్షియం & విటమిన్-డి: ఎముకల బలానికి..**

వయసు పెరిగే కొద్దీ మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గి 'ఆస్టియోపోరోసిస్' వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

కాల్షియం..

పాలు, పెరుగు, బాదం, ఆకుకూరల్లో లభిస్తుంది.

విటమిన్ డి..

ఇది ఎముకలు కాల్షియాన్ని గ్రహించడంలో సహాయపడుతుంది. సూర్యరశ్మి, పుట్టగొడుగులు, పాలు దీనికి ప్రధాన వనరులు.

**4. విటమిన్ సి..చర్మ సౌందర్యం.. రోగనిరోధక శక్తి..**

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్‌సి ముందుంటుంది.

వనరులు..

ఉసిరి, నారింజ, కివీ, స్ట్రాబెర్రీ, నిమ్మజాతి ఫలాలు.

ప్రయోజనం..

ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పించడంతో పాటు చర్మంపై ముడతలు రాకుండా కాపాడుతాయి.

**5. ఫైబర్.. జీర్ణక్రియ మెరుగుదలకు..**

మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడానికి ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. వనరులు..

ఓట్స్, బ్రౌన్ రైస్, తాజా పండ్లు,కూరగాయలు.

ప్రయోజనం..

ఇవి బరువును నియంత్రించడమే కాకుండా శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతాయి. సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు రోజూ తగినంత నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి వీలు కలుగుతుంది.



# పిస్తా క్యాండీ చేసి చూడండి!

పోషకాల చిరునామా పిస్తా. వీటితో క్యాండీ చేస్తే.. జిహ్వాకు పసందైన రుచి, ఒంటికి బోల్డంత బలం. దీని తయారీ కూడా సులువే..

**కావలసినవి:**

పిస్తా కప్పు,
పంచదార ముప్పావు కప్పు,
పాలు టేబుల్ స్పూన్,
యాలకుల పొడి పావు స్పూన్,
నెయ్యి రెండు స్పూన్లు,
కుంకుమపువ్వు కొద్దిగా,
నిమ్మరసం పావుస్పూన్

**తయారీ:**

పిస్తా పప్పులను దోరగా వేయించాలి. చల్లారిన తర్వాత జార్‌లో వేసి కాస్త కొంచెం బరకగా ఉండేలా గ్రైండ్ చేసి పక్కనుంచాలి. అడుగుభాగం మందంగా ఉన్న గిన్నెలో పావు కప్పు నీళ్లు, పంచదార వేసి మరిగించాలి. పంచదార కరిగాక.. సెగ తగ్గించి, పాలు పోసి సన్న సెగ మీదుంచాలి. పైకి తేలే మలినాలను తీసేయాలి. తీగ పాకం వచ్చిన తర్వాత నిమ్మరసం, పిస్తా పొడి, యాలకుల పొడి, కుంకుమపువ్వు, ఒకటిన్నర స్పూన్ల నెయ్యి జతచేసి.. అడుగంటకుండా కలియబెడుతూనే ఉండాలి. పాకం చిక్కబడి.. పాత్ర నుంచి విడిపోతున్నప్పుడు దించేయాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన ప్లేట్‌లో సమంగా సర్దాలి. కాస్త వేడి తగ్గాక.. చతురస్రంలా లేదా నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయాలి.

పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని సీసాలోకి తీసి.. రిఫ్రిజిరేటర్‌లో భద్రం చేసుకోవాలి. ఇవి మూడు వారాలు నిలవుంటాయి. రుచిగా ఉండే ఈ క్యాండీలు పిల్లలకు ఎంతో నచ్చుతాయి.



# తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం





- మోదీ 3.0 పాలనలో అత్యధిక లబ్ది పొందుతున్న రాష్ట్రం ఏపీ
- 2 ఏళ్లలో రూ.3 లక్షల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభం
- తెలంగాణలో 12 ఏళ్లలో 12 లక్షల కేంద్ర నిధులిచ్చాం
- యుద్ధంవల్ల ఆర్థిక సంక్షోభంలో ప్రపంచం
- దేశం సుస్థిరంగా ఉండాలంటే సప్త సూత్రాలను పాటించండి
- మీరు చేసే పొదుపు....దేశ భవితకు మలుపు
- నిరుద్యోగుల కష్టాలను కళ్లారా చూశా
- నిరుద్యోగులతో కలిసి 'నిరుద్యోగ మార్చ్' నిర్వహించిన
- అవినీతికి తావులేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తున్న ఘనత మోదీ సర్కార్ దే
- ఉద్యోగులారా.... నేషన్ ఫస్ట్... ఫ్యామిలీ నెక్స్ట్ అనే నినాదంతో పనిచేయండి
- గుంతకల్ "రోజ్ గార్ మేళా"లో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...
- 120 మందికి నియామక పత్రాలు అందజేసిన కేంద్ర మంత్రి

**గుంతకల్ వెలుతురు మే 23:**
కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మోదీ 3.0 పాలనలో దక్షిణ భారత దేశంలో కేంద్రం నుండి అత్యధిక ప్రయోజనాలు పొందుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందులో భాగంగా గత రెండేళ్ల లో రూ.3 లక్షల కోట్లకుపైగా ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేసుకోగలిగామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండటంవల్లే ఇది సాధ్యమైందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం సైతం మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో 12 లక్షల కోట్లు ఖర్చు చేసింది. తెలంగాణ ప్రజలు సైతం డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలనే భావనలో ఉన్నారని తెలిపారు. అమెరికా ఇరాన్, రష్యా ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచమంతా సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. భారత్ దేశం సుస్థిరంగా ఉండాలంటే ప్రధాని నరేంద్రమోదీ సూచించిన సప్తసూత్రాలను కచ్చితంగా పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సప్తసూత్రాలను పాటిస్తూ మీరే చేసే పొదుపు... ఈ దేశ భవితకు మలుపు కానుందని అన్నారు. శనివారం రోజున ఉదయం అనంతపురం జిల్లా గుంతకల్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన 'రోజ్ గార్'' మేళా కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఎడీఆర్ఎం శివప్రసాద్, డీపీఓ హెచ్.ఎల్.ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా 120 మంది అభ్యర్థులు ఉద్యోగ అపాయింట్ మెంట్ లెటర్లను అందుకున్నారు. అంతకుముందు కేంద్ర



**మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...**
కష్టపడి చదివి ఉద్యోగాలు పొందిన అభ్యర్థులందరికీ నా హృదయ పూర్వక అభినందనలు. మీ తల్లి దండ్రులకు ప్రత్యేక అభినందనలు. 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలనే లక్ష్యంతో 2022 అక్టోబర్ 22న రోజ్‌గార్ మేళాను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించినప్పుడు ఇది జరిగే పనేనా? అని చాలా మంది హేళన చేశారు. వాటిని పట్టించుకోకుండా అవినీతి, పైరవీలు, దళారుల ప్రమేయం లేకుండా ఇప్పటి వరకు 11 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన మోదీ కమిట్ మెంట్ కు నిదర్శనం. 19వ విడత ద్వారా 47 ప్రాంతాల్లో రోజ్ గార్ మేళా ద్వారా మరో 51 వేల ఉద్యోగాల భర్తీ చేసి నియామక పత్రాలు అందించాం. గతంలో లీకేజీలు, పైరవీలకు, దళారుల ప్రమేయంతో ఉద్యోగాలిచ్చేవారు. మోదీ పాలనలో అలాంటివి తావులేకుండా మెరిట్ ఆధారంగా అర్హులైన వారినే ఉద్యోగాలు వరిస్తున్నాయి. ఈ రోజ్ గార్ మేళాను నిరంతరం కొనసాగించాలని భావిస్తున్నాం. కర్మయోగి పోర్టల్ ద్వారా కొత్తగా ఉద్యోగాలు పొందిన వారంతా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరుతున్నా. భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా చేయాలనే సంకల్పంతో మోదీ కష్టపడి పనిచేస్తున్నారు. ఈ క్రుషిలో మీరంతా భాగస్వాములు కావాలి. కుటుంబానికే పరిమితం కావొద్దని కోరుతున్నా. దేశం ఫస్ట్... నెక్స్ట్ ఫ్యామిలీ అనే నినాదంతో పనిచేయండి. గతంలో నేను ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని పెద్ద ఎత్తున నిరుద్యోగులతో కలిసి ''నిరుద్యోగ మార్చ్'' నిర్వహించిన. హైదరాబాద్ సిటీ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లిన. అక్కడ నిరుద్యోగులు పడుతున్న కష్టాలను చూసిన. తిండికి పైసల్లేక అరటి పండ్లు తిని పొట్ట నింపుకున్న వాళ్లను చూశాను. రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలిచ్చే పరిస్థితి లేదు. కేంద్రం మాత్రం క్రమం తప్పకుండా నిరంతరం ఉద్యోగాలను భర్తీ చేస్తోంది. మీరంతా సగర్వంగా గల్లా ఎగరేసుకుని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలుగా బతకండి. పైరవీల్లేకుండా మీరు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాబట్టి అవినీతికి తావులేకుండా నిజాయితీ, నిబద్ధతతో పనిచేయండి. క్రియేటివితో ఆలోచించి మీరు చేస్తున్న ఉద్యోగం ద్వారా ప్రజలకు మరింత సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి. అమెరికా ఇరాన్, రష్యా ఉక్రెయిన్ యుద్ధంవల్ల ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంలో ఉంది. భారత్ ఆ సంక్షోభంలోకి వెళ్లకూడదంటే మోదీగారి సప్త సూత్రాలను పాటించాలి.అవేమిటంటే..

**1.పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించండి.**
**2.మెట్రో, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, కార్‌పూలింగ్, ఎలక్ట్రిక్ వాహనాలను వాడండి.**
**3.బంగారం కొనుగోళ్లు తగ్గించండి.**
**4.వంటనూనె పొదుపుగా వాడండి.**
**5.రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయంవైపు మళ్లండి.**
**6.'వోకల్ ఫర్ లోకల్' నినాదం స్ఫూర్తితో విదేశీ వస్తువుల కంటే భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేయండి.**
**7. వర్క్ ఫ్రం హోం కు ప్రాధాన్యతనివ్వండి**

. దేశ సరిహద్దుల్లో ఎండ, వాన, మంచు తుఫాన్లను తట్టుకుని సేవ చేస్తున్న జవాన్లు ఎంత గొప్ప వారో... సప్త సూత్రాలను పాటించే వారు అంతే గొప్ప వారు. 1965లో 50 రోజులపాటు ఇండియా పాకిస్తాన్ యుద్ధం... దేశంలో ఆర్థిక, ఆహార సంక్షోభం... ''ప్రతి రోజు ఒక పూట తిండి మానేయండి లేదా ఒక్క పూట ఉపవాసం ఉండండి''అని పిలుపుకు అద్భుత స్పందన వచ్చింది. జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైన్యం పరంగా ధ్రుఢంగా నిలిచింది. హరిత విప్లవం వైపు వేగంగా అడుగులు పడి ఆహార ధాన్యాల కొరత లేకుండా చేసుకోగలిగాం. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మోదీగారి సప్త సూత్రాలను పాటించండి. విదేశీ వస్త్రాలను కొనకండి. స్వదేశీ వస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వండి. క్రియేటివితో ఆలోచించి దేశాన్ని సుసంపన్నంగా మార్చండి. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తెలుగు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరుతున్నా...

దేశంలోని అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్నదే మోదీ లక్ష్యం. అందుకోసం నిరంతరం కష్టపడుతున్నారు. అందులో భాగంగా మోదీగారికి తెలుగు రాష్ట్రాలంటే ప్రత్యేకమైన అభిమానం. యూసీఎఫ్ కింద ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు 7 వేల 766 కోట్లు మంజూరు చేసింది. తెలంగాణ అభివృద్ధి కోసం గత 12 ఏళ్లలో 12 లక్షల కోట్లు ఖర్చు చేసింది. మోదీగారి 3.0 పాలనలో ఏపీకి అత్యధిక నిధులిస్తోంది. రెండేళ్లలోనే 3 లక్షల కోట్లకుపైగా ప్రాజెక్టుల ప్రారంభించారు. కర్నూలు పర్యటనలో 13 వేల 430 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభించారు. అమరావతి రాజధాని అభివృద్ధి పనులకు 58 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటన. దక్షిణ భారత దేశంలో మోదీ 3.0 పాలనలో అత్యధిక ప్రయోజనాలు పొందుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. దీనికి కారణం డబుల్ ఇంజిన్ సర్కార్ కొనసాగడమే. అందువల్లే కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలో ఉంటే రాష్ట్రానికి ఎన్ని లాభాలు ఉంటాయో ఏపీయే నిదర్శనం. అంత్యోదయ సిద్ధాంతాన్ని తూ.చ తప్పకుండా పాటిస్తూ... అంబేద్కర్ స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను దేశ ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం మోదీదే.

---

# జగన్ ఫ్యామిలీ నేర రాజకీయాలకు కేంద్రం

- మంత్రి పయ్యావుల కేశవ్
- జగన్ కుటుంబం బాధితులు కాదు.. నిందితులే
- ఫ్యాక్షన్ రాజకీయాలకు వైఎస్ కుటుంబమే కారణం
- జగన్ తాత రాజారెడ్డి నుంచే హింసాత్మక రాజకీయాలు ఆరంభం కుటుంబ ఫ్యాక్షన్‌ను రాష్ట్ర రాజకీయాల్లోకి తీసుకువచ్చారని విమర్శ
- పులివెందుల పరిణామాలపై పుస్తకం విడుదల చేస్తామన్న కేశవ్
- గొడ్డలి పార్టీగా వైసీపీని అభివర్ణించిన ఆర్థికశాఖ మంత్రి
- రాజ్యాంగ వ్యవస్థలపై కూడా దాడులు చేశారంటూ తీవ్ర విమర్శలు



**అమరావతి వెలుతురు మే 23:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నేరపూరిత రాజకీయాలకు కేంద్రబిందువుగా జగన్ కుటుంబమే నిలిచిందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. సమాజంలో తమ కుటుంబాన్ని బాధితులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. వాస్తవానికి జగన్ కుటుంబం నిందితులేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబమేనని ఆయన విమర్శించారు.
రాజకీయ హింస, వర్గపోరు, భయానక వాతావరణానికి పునాది వేసిన కుటుంబం జగన్ కుటుంబమని వ్యాఖ్యానించిన పయ్యావుల కేశవ్.. కుటుంబాల మధ్య పరిమితమైన ఫ్యాక్షన్ సంస్కృతిని రాజకీయ వ్యవస్థలోకి తీసుకువచ్చిందీ అదే కుటుంబమని ఆరోపించారు. ముఖ్యంగా జగన్ తాత రాజారెడ్డి కాలం నుంచే ఈ తరహా హింసాత్మక రాజకీయాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాయలసీమలో ఒకప్పుడు కొన్ని కుటుంబాలు, వర్గాల మధ్య మాత్రమే ఉన్న ఫ్యాక్షన్ ధోరణిని రాష్ట్ర రాజకీయాల దాకా విస్తరించారని విమర్శించారు. ఆ తర్వాత అదే రాజకీయ సంస్కృతి మరింత ప్రమాదకర రూపం దాల్చిందని పేర్కొన్నారు. ఎన్నికల రాజకీయాల్లో భయపెట్టడం, బెదిరింపులు, హింసను ఆయుధాలుగా మార్చిన రాజకీయ విధానం జగన్ కుటుంబం నుంచే ప్రారంభమైందన్నారు. జగన్ కుటుంబం తమను స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంగా చెప్పుకునే ప్రయత్నం చేస్తోందని ఎద్దేవా చేసిన పయ్యావుల.. వినే వారు ఉంటే ఏదైనా చెబుతారని విమర్శించారు. అందుకే ప్రజలకు వాస్తవాలను గుర్తు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. చరిత్రను వక్రీకరించి ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పులివెందుల ప్రాంత రాజకీయ పరిణామాలు, అక్కడి హింసాత్మక రాజకీయ చరిత్రపై ఒక సమగ్ర పుస్తకాన్ని విడుదల చేసే ఆలోచనలో ఉన్నామని పయ్యావుల కేశవ్ వెల్లడించారు. గతంలో జరిగిన సంఘటనలు, రాజకీయ హత్యలు, వర్గపోరాటాలు, భయానక పరిస్థితులను ప్రజలకు వివరించేలా ఆ పుస్తకం ఉంటుందని తెలిపారు. కొత్త తరం నిజాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీని ఉద్దేశించి 'గొడ్డలి పార్టీ'గా వ్యాఖ్యానించిన మంత్రి.. ఆ పార్టీ రాజకీయాల వల్ల సమాజంలో తరాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హింసను రాజకీయ సాధనంగా ఉపయోగించడం వల్ల యువతపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, వాదోపవాదాలు, ప్రజా తీర్పు ప్రధానమని.. కానీ వైసీపీ మాత్రం భయపెట్టే రాజకీయాలను ప్రోత్సహించిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వ్యవస్థను దెబ్బతీసిందీ అదే పార్టీ అని ఆరోపించిన పయ్యావుల..పరిశ్రమలు, పెట్టుబడులు, రాజ్యాంగ సంస్థలపైనా తీవ్ర ప్రభావం పడిందన్నారు. వ్యాపార వాతావరణం దెబ్బతినడం వల్ల రాష్ట్రానికి ఆర్థిక నష్టం జరిగిందని పేర్కొన్నారు. పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి కనిపించలేదని విమర్శించారు. జగన్ తనను తాను మంచి వ్యక్తిగా చూపించుకునేందుకు సెల్ఫ్ సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నారని పయ్యావుల ఎద్దేవా చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రాజకీయాల్లో ఎవరి పాత్ర ఏమిటో రాష్ట్రానికి తెలుసునన్నారు. ప్రజల్ని భావోద్వేగాలతో ప్రభావితం చేయడం ఎప్పటికీ సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ కూడా పయ్యావుల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ హత్య వెనుక ఎవరు ఉన్నారో రాష్ట్ర ప్రజలకు తెలిసిపోయిందన్నారు. జగన్ చెల్లి చెప్పిన విషయాల నుంచే అనేక సందేహాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిక్కర్ వేసుకున్న చిన్న పిల్లాడికీ ఆ కేసు గురించి అవగాహన ఉందని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో హింస, భయపెట్టే సంస్కృతికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విలువలు, చర్చలు, అభివృద్ధి రాజకీయాలు ముందుకు రావాలని అన్నారు. వ్యక్తిగత దాడులు, ఫ్యాక్షన్ సంస్కృతి, ద్వేష రాజకీయాలు రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరమని హెచ్చరించారు. రాష్ట్ర రాజకీయాలు కొత్త దిశగా వెళ్లాలంటే ప్రజలు కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఆపరేషన్ క్లీన్ స్వీప్

- అన్ని మున్సిపాలిటీల్లో ఆపరేషన్ క్లీన్ స్వీప్‌కు శ్రీకారం
- నాలుగు వారాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ
- విజయవాడలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఊడ్చిన మంత్రి
- డివైడర్లకు పెయింటింగ్, మొక్కలు నాటి అవగాహన కార్యక్రమం
- అన్న క్యాంటీన్‌లో ప్రజలతో కలిసి అల్పాహారం చేసిన నారాయణ
- ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమం నిర్వహణ
- మొదటి వారం రోడ్లు, పబ్లిక్ ప్లేస్‌ల శుభ్రతపై దృష్టి
- రెండో వారం కాలువల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు
- మూడో వారం చెత్త వేరు చేసే విధానంపై అవగాహన
- నాలుగో వారం పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ కార్యక్రమం



**అమరావతి వెలుతురు మే 23:**
రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. పట్టణాలను పూర్తిస్థాయిలో శుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నాలుగు వారాల పాటు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మంత్రి పీ నారాయణ తెలిపారు. విజయవాడలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో మంత్రి నారాయణ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఊడ్చి పరిశుభ్రతపై సందేశం ఇచ్చారు. నగరంలోని డివైడర్లకు పెయింటింగ్ వేయడంతో పాటు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్న క్యాంటీన్‌లో ప్రజలతో కలిసి అల్పాహారం చేసి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. కేవలం ప్రభుత్వ యంత్రాంగం ఒంటరి కాకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, యువత, కాలనీల సంఘాలు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారం లేకుండా పరిశుభ్రమైన పట్టణాల లక్ష్యం సాధ్యం కాదన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నాలుగు విడతలుగా అమలు చేయనున్నట్టు తెలిపారు. మొదటి వారంలో ప్రధాన రహదారులు, పబ్లిక్ ప్లేస్‌లు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్లు వంటి చోట్ల శుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నట్టు చెప్పారు. చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేయడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించనున్నట్టు వెల్లడించారు. రెండో వారంలో కాలువల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దోమలు, వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. మూడో వారంలో ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్టు వెల్లడించారు. ఇళ్ల వద్ద, షాపుల వద్ద చెత్తను వేర్వేరుగా ఇవ్వడం వల్ల వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఇది కీలకమని అన్నారు. నాలుగో వారంలో పబ్లిక్ టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలు ఉపయోగించే మరుగుదొడ్లను శుభ్రంగా నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. పట్టణాల్లో స్వచ్ఛతకు సంబంధించి శాశ్వత మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. నగరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. సమాజం వారిని గౌరవించాలని, వారికి అవసరమైన భద్రతా పరికరాలు, సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ నాలుగు వారాల కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన పట్టణాలు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పునాది అవుతాయని పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7231/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com